


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 28 ఏప్రిల్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 183


| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహుళ చవితి ఉ.6.23 వరకు, మూల రా.2.50, వర్జ్యం ఉ.10.55 నుంచి 12.31 వరకు తిరిగి రా.1.21 నుండి 2.58 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం సా.4.32 నుంచి 5.22 వరకు

## ఏపీలో ముగిసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ



2 లో

● ఏపీలో మే 13న సార్వత్రిక ఎన్నికలు ● ఏప్రిల్ 25తో ముగిసిన నామినేషన్ల దాఖలు ప్రక్రియ ● తాజాగా నామినేషన్ల పరిశీలన కూడా పూర్తి ● ఎల్లుండి వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ● ఆ తర్వాత తుది అభ్యర్థుల జాబితా విడుదల

## కర్ణాటకకు కేంద్రం రూ.3,454 కోట్ల కరువు నిధి

● కరువు సహాయక పనుల కోసం నిధుల విడుదల ● కమిటీ కరువు ఉపశమనం (ఖరీఫ్ 2023) కింద ఆమోదం ● కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటన

వివరాలు-6లో



## ముచ్చటగా మూడోసారి
# మోడీని ప్రధానిని చేద్దాం



6 లో

● దేశ ప్రజలకు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పిలుపు ● పోరుబందరులో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా

వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనుశుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు.

## ఓటు హక్కు మాత్రమే
## కాదు బాధ్యత



2 లో

● ఓటు తప్పక వేయండి ● దేశ భవిష్యత్తు యువ ఓటర్ల భుజస్కందాలపై ఉంది ● యువ ఓటర్ల నమోదులో జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ అభినందనీయం ● ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలతో రాష్ట్రంలో 10.3 లక్షలకుపైగా యువ ఓటర్లు నూతనంగా నమోదు

## 400 స్థానాల్లో గెలిస్తే
# రిజర్వేషన్లు రద్దు

● కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ● దేశాన్ని రిజర్వేషన్ రహిత హిందూ దేశంగా మార్చాలనేది బీజేపీ కుట్ర అన్న రేవంత్ రెడ్డి ● రిజర్వేషన్ రద్దుపై కిషన్ రెడ్డి, ఈటల, కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్న

400 లోక్ సభ స్థానాల్లో గెలిస్తే ఎవరి అవసరం లేకుండా రిజర్వేషన్లను రద్దు చేయవచ్చుననేది బీజేపీ కుట్ర అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. 2025తో ఆరెస్సెస్‌ను స్థాపించి వందేళ్లవుతుందన్నారు.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# టూరిజం మంత్రి ఎవరు

● అరకులో షర్మిల వ్యాఖ్యలు ● అరకులో కాంగ్రెస్ న్యాయ యాత్ర ● ఆదివాసీల కోసం వైఎస్సార్ ఎన్నో పనులు చేశారన్న షర్మిల ● ఇప్పుడు వారిని పట్టించుకునే వారే లేరని ఆరోపణ ● రోజా మాత్రం జబర్దస్తీగా ఉన్నారని వ్యంగ్యం



2 లో

ఏపీ న్యాయ యాత్రలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేడు 19వ రోజు ఎన్నికల ప్రచారం కొనసాగించారు. అరకులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలో పాల్గొన్నారు.

## రెండు విడతల్లో
# రూ.3,500 పెన్షన్

● అమ్మ ఒడి రూ. 17 వేలకు పెంపు ● వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను విడుదల చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ● వైసీపీ మేనిఫెస్టోలోని 9 ప్రధాన హామీలు ● మేనిఫెస్టో విడుదల చేస్తూ ఏపీ సీఎం జగన్ ప్రసంగం ● ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాల వివరణ



2 లో

## కాంగ్రెస్ సర్కార్ వల్లే
# కరెంటు పోతుంది



6 లో

● నేను భోజనం చేస్తుంటే రెండు సార్లు కరెంట్ పోయింది ● గంట క్రితం శ్రీనివాస్ గౌడ్ నివాసంలో భోజనం చేస్తుండగా కరెంట్ పోయిందని వెల్లడి ● కరెంట్ పోవడం లేదని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఊదరగొడుతున్నారని విమర్శ

## అంతా ఇంతే!





బ్యాండేజీ తీస్తే ఇక మన ఓట్లకు బ్యాండేనేమో సార్

## రాష్ట్రంలో దొంగలుపడ్డారు
# కాపాడుకుందాం

● నేను అభివృద్ధికి బ్రాండ్...జగన్ నేరాలు, ఘోరాలకు బ్రాండ్ ● ప్రజలకు ఏం చేస్తాడో చెప్పలేక జగన్ చేతులెత్తేశారు ● కూటమి మేనిఫెస్టో సూపర్ హిట్...వైసీపీ మేనిఫెస్టో ఫట్ ● ఆత్మకూరు ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

రాష్ట్రంలో దొంగలు పడ్డారని, అందరం కలిసి కాపాడుకుందామని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ఏం చేస్తాడో చెప్పలేక జగన్మోహన్ రెడ్డి చేతులెత్తేశాడని అన్నారు. నెల్లూరు జిల్లా, ఆత్మకూరులో శనివారం ప్రజాగళం సభలో ప్రసంగించారు.



2 లో

## ప్రజారాజ్యం పార్టీ విలీనానికి
## కారణం ఈ ఎమ్మెల్యేనే



2 లో

● కాకినాడ రూరల్‌లో వారాహి విజయభేరి సభ ● హాజరైన పవన్ కల్యాణ్ ● కురసాల కన్నబాబుకు, తనకు ప్రత్యేక సంబంధం ఉందని వెల్లడి ● తమ వద్ద డొక్కు స్కూటర్‌పై తిరుగుతుండేవాడని వ్యాఖ్యలు

## అది మేనిఫెస్టో కాదు
# జగన్ రాజీనామా లేఖ



● ఇవాళ వైసీపీ మేనిఫెస్టో విడుదల చేసిన సీఎం జగన్ ● జగన్ ఎన్నికలకు ముందు రాజీనామా చేసినట్టుగా ఉందన్న లోకేశ్ ● జగన్ అస్త్రసన్యాసం చేసినట్టు మేనిఫెస్టో చెబుతోందని వెల్లడి

వివరాలు-2లో




# అది మేనిఫెస్టో కాదు... జగన్ రాజీనామా లేఖలా ఉంది : నారా లోకేశ్

● ఇవాళ వైసీపీ మేనిఫెస్టో విడుదల చేసిన సీఎం జగన్ ● జగన్ ఎన్నికలకు ముందు రాజీనామా చేసినట్టుగా ఉందన్న లోకేశ్ ● జగన్ అస్త్రసన్యాసం చేసినట్టు మేనిఫెస్టో చెబుతోందని వెల్లడి

ఏపీ సీఎం జగన్ ఇవాళ వైసీపీ మేనిఫెస్టో ప్రకటించడం తెలిసిందే. దీనిపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. ఈరోజు జగన్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో చూశాక... ఎన్నికలకు ముందే ఆయన రాజీనామా లేఖలా అనిపించిందని ఎద్దేవా చేశారు. మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి రచ్చబండ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ... రూ.200 రూపాయల పెన్షన్ ను రూ.2 వేలు చేసింది చంద్రబాబునాయుడు అని వెల్లడించారు. జగన్ అయిదేళ్లలో రూ.500 పెంచుతానని మేనిఫెస్టోలో ప్రకటించడం ఆయన దివాలాకోరు తనానికి నిదర్శనం అని విమర్శించారు. ఎన్నికలకు ముందే జగన్ అస్త్ర సన్యాసం చేసినట్లు వైసీపీ మేనిఫెస్టో స్పష్టం చేస్తోందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వచ్చేది కూటమి ప్రభుత్వమే... అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచుతాం. పెన్షన్ సొమ్మును వాలంటీర్ల ద్వారా అవ్వాతాతల ఇళ్లకు వెళ్లి అందించే బాధ్యత నాది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే చేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాల్లో అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతాం అని లోకేశ్ హామీ ఇచ్చారు.

# రెండు విడతల్లో రూ.3,500 పెన్షన్

● అమ్మ ఒడి రూ. 17 వేలకు పెంపు ● వైసీపీ మేనిఫెస్టోను విడుదల చేసిన సిఎం జగన్ మోహన్ రెడ్డి ● వైసీపీ మేనిఫెస్టోలోని 9 ప్రధాన హామీలు ● మేనిఫెస్టో విడుదల చేస్తూ ఏపీ సీఎం జగన్ ప్రసంగం ● ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాల వివరణ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి, వైసీపీ చీఫ్ జగన్ మోహన్ రెడ్డి శనివారం పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. మళ్లీ గెలిపిస్తే రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక చేయబోయే కార్యక్రమాలను, చేపట్టబోయే సంక్షేమ పథకాల జాబితాను వెల్లడించారు. కిందటి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, ప్రస్తుతం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ జగన్ ప్రసంగించారు. పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రధాన హామీలను సంక్షిప్తంగా మీడియా లైవ్ లో జగన్ ప్రజలకు వివరించారు.

**తొమ్మిది ప్రధాన హామీలు ఇవీ**

**పెన్షన్ రూ.3,500 (రెండు విడతల్లో) పెంపు**

వైఎస్సార్ చేయూత పథకం ద్వారా అందిస్తున్న మొత్తాన్ని 8 విడతల్లో రూ.75 వేల నుంచి రూ.1.50 లక్షలకు పెంపు

అమ్మ ఒడి పథకం కింద అందిస్తున్న మొత్తాన్ని 2 వేలు పెంచి రూ. 17 వేలు అందజేస్తామని హామీ

వైస్సార్ రైతు భరోసా రూ.16 వేలు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు

వైఎస్సార్ కాపు నేస్తం లబ్ధిదారులకు ఇప్పుడిస్తున్న రూ.60 వేలను నాలుగు విడతల్లో రూ.1.20 లక్షలకు పెంచుతామని వెల్లడి. ఈబీసీ నేస్తం కింద ఇప్పుడిస్తున్న రూ. 45 వేల మొత్తాన్ని రూ.1.05 వేలకు పెంపు (నాలుగు దఫాల్లో). వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం. అర్హులైన పేదవాళ్లకు ఇళ్లు. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా, విద్యాకానుక పథకాల కొనసాగింపు. లారీ డ్రైవర్లు, టిప్పర్ డ్రైవర్లకు కూడా వాహన మిత్ర వర్తింపు. రూ. 10 లక్షల వరకు ప్రమాద బీమా.

# ఓటు హక్కు మాత్రమే కాదు బాధ్యత




● ఓటు తప్పక వేయండి ● దేశ భవిష్యత్తు యువ ఓటర్ల భుజస్కందాలపై ఉంది ● యువ ఓటర్ల నమోదులో జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ అభినందనీయం ● ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలతో రాష్ట్రంలో 10.3 లక్షలకుపైగా యువ ఓటర్లు నూతనంగా నమోదు ● యువ ఓటర్ల భాగస్వామ్యంతోనే ఎన్నికల పండుగ విజయవంతం ● గుంటూరులో మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువ ఓటర్లతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఓటు హక్కు కల్గిన ప్రతి ఓటరు మే 13వ తేదిన జరిగే పోలింగ్ లో తప్పక ఓటు వేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. శనివారం స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఓటరు అవగాహన కోసం లెట్స్ ఓట్ సంస్థ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతతో నిర్వహించిన 3కె వాక్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగన్నాథ్, లెట్స్ ఓట్ సంస్థ జాతీయ కన్వీనర్ కె సుబ్బరంగయ్య తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదు అది ఒక బాధ్యత, కర్తవ్యం, నిబద్ధత అనే విషయం మన అందరికి తెలుసని అన్నారు. ఓటు హక్కు వినియోగించటం దేశం పట్ల మన విధి అన్నారు. ప్రభుత్వ పరిపాలనను మార్చేశక్తి ఓటుకు ఉందన్నారు. దేశ భవిష్యత్తుపట్ల బాధ్యత ప్రజాస్వామ్యం పట్ల కర్తవ్యం యువతరం భుజస్కందాలపై ఉందన్నారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరైన యువత ఈ దేశానికి రాష్ట్రానికి ఆశాకిరణం అన్నారు. యువత మీద మాకు ఉన్న నమ్మకం వారు యువకులై ఉండటమే కాదని ఈ దేశ భవిష్యత్తు వారి భుజస్కందాలపై ఆదారపడి ఉందన్నారు. ప్రజల అభీష్టం మేరకే దేశ,రాష్ట్ర పాలనా ఏర్పాటు నిర్ణయించబడుతుందని తెలిపారు. మీ అభిప్రాయాన్ని వ్యక్తపర్చటానికి, మీ ఎంపికను వ్యక్తికరించటానికి మీ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఇదే అన్నారు. దేశ పౌరులుగా యువతకు క్రొత్త దృష్టి కోణం ఉంటుందని, దేశ భవిష్యత్తు వారి భుజస్కందాలపై ఆదారపడి ఉంటుందని అందువలన ఎన్నికల సంఘం ఎల్లప్పుడు యువతరాన్ని అన్ని విధాల ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల పండుగలో యువత క్రొత్త ఉత్సాహంతో ఓటును వినియోగించుకోవటం ద్వారా దేశానికి మేలు చేసే నిర్ణయాన్ని చేపడతారని ఎన్నికల సంఘం ప్రతినిధులుగా మేము కూడ భావిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఎన్నికల కసరత్తును పండుగలాగ తీసుకోవటం జరిగిందని, ఈ పర్వాన్ని ఎన్నికల కమిషన్ చునావ్ కా పర్వ్ – దేశ్ కా గర్వ్ అన్నారన్నారు. ఈ ఎన్నికల పండుగలో యువకుల భాగస్వామ్యం లేకుండా పూర్తి కాదన్నారు. గత ఏడాది అక్టోబరు మాసంలో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేయటం జరిగింది. అందులో 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన యువ ఓటర్లు 2.5 లక్షలు మాత్రమే కలిగి ఉండటం నిరుత్సాహకరంగా ఉండేది. ఎన్నికల కమిషన్, జిల్లా యంత్రాంగాలతో, సేవా సంస్థలతో యువ ఓటర్లు నమోదు ప్రక్రియను ప్రత్యేక దృ ష్టితో చేపట్టడం వలన రాష్ట్రంలో 10.3 లక్షలకు పైగా యువ ఓటర్లను నూతనంగా నమోదు చేయటం జరిగిందన్నారు. యువ ఓటర్ల నమోదుకు శ్రద్ధ తీసుకున్న గుంటూరు జిల్లా యంత్రాగాన్ని అభినందిస్తున్నామన్నారు. వీరందరు పోలింగ్ రోజు ఓటు వినియోగించుకోనేలా చేయటం పెద్ద సవాలు అన్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువతతో పాటు ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలువునిచ్చారు. ప్రతి ఒక్కరు ఓటు విలువను గుర్తించి తమ ఓటు హక్కును సద్వినియోగ పర్చాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో యువతతో పాటు ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించటంలో ఉదాసీనత ప్రదర్శిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల పరిధిలోని దాదావు 20 నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం దేశంలో నమోదైన సగటు ఓటింగ్ శాతం 68 శాతం కంటే తక్కువగా ఉందని తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి పట్టణాల్లో ఓటింగ్ శాతం తక్కువగా వుందన్నారు. అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న లెట్స్ ఓట్ సంస్థ కృషిని అభినందించారు.

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మే 13వ తేదిన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని దేశంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బాగస్వామ్యులు కావాలన్నారు. దేశవ్యాప్తంగా మే 13వ తేదిన లోక్ సభకు, రాష్ట్రంలో శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయన్నారు. ప్రపంచలోని 60 దేశాల్లో ఈ సంవత్సరం ఎన్నికలు జరుగుతున్నయన్నారు. కోట్లమంది ఓటర్లు ఒక్కసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో జరుగుతున్న ఎన్నికలపై ప్రపంచం దృష్టి ఉందన్నారు. దేశంలో గత కొన్ని దశబ్దాలుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నదన్నారు. భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించిందని, గతంలో కొన్ని ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగంపై కొంత అవగాహనే లోపం ఉందన్నారు. ప్రస్తుతం ఎన్నికల సంఘం చేపడుతున్న కార్యక్రమాల వలన అవగాహన పెరిగిందని, కానీ యువత ఇప్పటికీ ఓటు హక్కు నమోదులోకాని, వినియోగంలో కానీ కొంత నిర్లిప్తత ఉందన్నారు. ఈ రెండు సవాళ్ళును అధిగమించేందుకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి జారీ చేసిన సూచనల మేరకు జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించటాన్ని జిల్లా యంత్రాంగం చాలెంజ్ గా తీసుకోవటం జరిగిందన్నారు. విద్యాసంస్థల యాజమాన్యలను భాగస్వాములను చేసి ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం జిల్లాలో 18 నుంచి 19 సంవత్సరాలు వయస్సు ఉన్న యువతి, యువకులు 43,500 మందిని ఓటర్లుగా నమోదు చేయటం జరిగిందన్నారు. వీరందరు ఓటు హక్కు వినియోగించుకోవటంతో పాటు మీ బాధ్యతగా కుటుంబసభ్యులను, స్నేహితులను ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిల్చోవాలన్న కొద్ది పాటి నిర్లప్తత వలన ఓటు వినియోగంలో ఆసక్తి చూపటం లేదన్నారు. మొదటి సారిగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న 18 సంవత్సరాల వయస్సు ఉన్న యువ ఓటర్లు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించటంలో బాధ్యత తీసుకోవాలన్నారు. యువ ఓటర్లు నమోదు, ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవటం సవాళ్ళును అధిగమించటం ద్వారానే భారత రాజ్యాంగం 61 సవరణ ద్వారా ఓటు హక్కుకు అర్హత 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన లక్ష్యం నెరవేరుతుందన్నారు. జిల్లాలో మొట్ట మొదటి సారిగా ఓటు హక్కు పొందిన వారితో పాటు, ఓటర్లు అందరూ మే 13వ తేదిన జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినయోగించుకోవాలని ఆశిస్తున్నామన్నారు. సభ అనంతరం యువతతో ఓటరు ప్రతిజ్ఞ చేయించి, రాష్ట్ర ప్రదాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగన్నాథ్, లెట్స్ ఓట్ సంస్థ జాతీయ కన్వీనర్ కె సుబ్బరంగయ్య తో కలసి ఎన్టీఆర్ సేడియం వద్ద మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతతో నిర్వహించిన 3కె వాక్ ను జెండా ఊపి ప్రారంభించారు. వాక్ లో పాల్గొన్న యువత ఓటు హక్కు ప్రాధాన్యత, అవశ్యకతను వివరించే ప్లే కార్డులతో, నినాదాలతో ఓటర్లుకు అవగాహన కల్పించారు. ఎన్టీఆర్ స్టేడియం నుంచి ప్రారంభమైన 3కె వాక్ లక్ష్మీపురం, మధర్ థెరిస్సా విగ్రహం సెంటరు, కొరిటెపాడు, వెల్కమ్ హోటల్ మీదుగా తిరిగి ఎన్టీఆర్ స్టేడియం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, నగరపాలక సంస్థ అదనవు కమిషనర్ కె రాజ్యలక్ష్మీ, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీకర్, లెట్స్ ఓట్ గుంటూరు చాప్టర్ కన్వీనర్ ప్రో.కె మాలకొండయ్య, కో ఆర్డినేటర్ టి బాలజి శ్రీనివాస్, విద్యాసంస్థల యాజమాన్యాల ప్రతినిధులు, పెద్ద ఎత్తున నూతనంగా ఓటు హక్కు పొందిన యువతీ, యువకులు పాల్గొన్నారు.

## ప్రజారాజ్యం పార్టీ విలీనానికి ఈ ఎమ్మెల్యేనే మూలకారకుడు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేనాని పవన్ కల్యాణ్ ఈ సాయంత్రం కాకినాడ రూరల్ లో ఏర్పాటు చేసిన వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబుకు, తనకు ప్రత్యేక సంబంధం ఉందని అన్నారు. గత దశాబ్దకాలంగా నేను రోడ్ల మీద తిరుగుతూ, నలుగుతూ ఉన్నానంటే దాని వెనుక కారణం ఉంది. 2009లో ప్రజారాజ్యం పార్టీ ద్వారా నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. పార్టీలో నేను వ్యవస్థాపక సభ్యుడ్ని... పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడానికి మూలకారకుడు కురసాల కన్నబాబే. ప్రజారాజ్యం పార్టీ పెట్టాలని 2008లో నిర్ణయం తీసుకున్నప్పుడే చెప్పాను... నేను ప్రజల కోసం రోడ్ల మీదకు వస్తాను, తిరుగుతాను అని చెప్పాను. ఆ మాటకు నేను ఇప్పటికీ కట్టుబడే ఉన్నాను. కురసాల కన్నబాబు ఒక డొక్కు స్కూటర్ లో మా వద్ద తిరుగుతుండేవాడు. కన్నబాబు... ఇలా రా... అంటే పరిగెత్తుకుని వచ్చేవాడు. చిరంజీవికి గారికి ఏదైనా చిన్న ఇన్ఫర్మేషన్ కావాలంటే ఇచ్చే వ్యక్తి, అంచెలంచెలుగా ఎదిగాడు. నాయకులుగా ఎదగడాన్ని మేం వ్యతిరేకించం... మేమేమీ అభ్యంతరం పెట్టం. నాయకులుగా ఎదగాలి కూడా. కానీ నువ్వు ఎవరిని తొక్కేసి నాయకుడిగా ఎదుగుతున్నావన్నదే ముఖ్యం. కాకినాడ ప్రాంతంలో శెట్టిబలిజలు, మత్స్యకారుల సామాజికవర్గాలు బలంగా ఉన్నాయి. నేను అన్ని కులాలకు సమ ప్రాధాన్యత ఇస్తాను. నేను ఒక కులానికి చెందిన వ్యక్తిని కాను. నేను ఒక కులానికి చెందినవాడ్ని అయితే కులనేతను అయిపోతాను... కానీ నేను ఒక పార్టీకి అధినేతను. రాష్ట్రం బాగుండాలి, దేశం బాగుండాలి అని కోరుకునే వ్యక్తిని. టీడీపీ అధినేత చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు నేను ఏ పార్టీ అని ఆలోచించలేదు. రాష్ట్రం బాగుండాలి... దీనికి ఒక నాయకత్వం సరిపోదు, చాలామంది నాయకులు ఏకతాటిపైకి రావాలి, అనుభవజ్ఞులైన నాయకులు ఉండాలి అని దీర్ఘంగా ఆలోచించాను. నలిగిపోతూ, కుమిలిపోతూ ఉన్న తెలుగుదేశం క్యాడర్ కు జనసేన అండగా ఉంది అని రాజమండ్ర వచ్చి భుజం కాశాను. పొత్తులో భాగంగా చంద్రబాబు, బీజేపీ, మేం అందరం త్యాగాలు చేశాం అని పవన్ కల్యాణ్ వివరించారు.

## ఏపీలో ముగిసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనుండగా, ఏప్రిల్ 25తో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. తాజాగా నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కూడా పూర్తయింది. రాష్ట్రంలోని 25 లోక్ సభ స్థానాలకు 686 నామినేషన్లు రాగా, వాటిలో 503 నామినేషన్లకు ఆమోదం లభించింది. 183 నామినేష్లను తిరస్కరించారు. అత్యధికంగా గుంటూరు పార్లమెంటు స్థానానికి 47 నామినేషన్లు వచ్చాయి. అత్యల్పంగా శ్రీకాకుళం పార్లమెంటు స్థానానికి 16 నామినేషన్లు దాఖలయ్యాయి. అటు, 175 అసెంబ్లీ స్థానాలకు 3,644 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో 2,705 నామినేషన్లకు ఆమోదం లభించింది. 939 నామినేష్లను రిటర్నింగ్ అధికారులు తిరస్కరించారు. అత్యధికంగా తిరుపతి అసెంబ్లీ స్థానానికి 52 నామినేషన్లు వచ్చాయి. అత్యల్పంగా చోడవరం అసెంబ్లీ స్థానానికి 8 నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా, ఈ నెల 29 వరకు నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు గడువు ఉంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిశాక... తుది అభ్యర్థుల జాబితా ప్రకటించనున్నారు.

## మా మేనిఫెస్టోను చంద్రబాబు కాపీ కొట్టారు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోను ఆ పార్టీ అధినేత, సీఎం జగన్ ఈరోజు విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ... 2014లో మేనిఫెస్టో పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలను మోసం చేశారని విమర్శించారు. 2019 అధికారంలోకి వచ్చిన జగన్ మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నింటినీ అమలు చేసి చూపించారని అన్నారు. కరోనా సంక్షోభ సమయంలో కూడా హామీల అమలును కొనసాగించారని కొనియాడారు. ఇప్పుడు మరోసారి కూటమిగా జతకట్టి ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు వస్తున్నారని పేర్ని నాని విమర్శించారు. 2019 వైసీపీ మేనిఫెస్టోలో ఉన్న అంశాలనే కాపీకొట్టి... సూపర్ 6, సూపర్ 10 పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 2019 మాదిరే ఇప్పుడు కూడా మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీకి కట్టుబడి ఉంటామని, అన్ని హామీలను నెరవేరుస్తామని చెప్పారు.

# కొండంత అండగా ఉంటా



విజయవాడ, ప్రధాన ప్రతినిధి : ప్రజలకు కొండంత అండగా ఉంటానని, అందరి కష్టాలు తీరుస్తానని విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి హామీ ఇచ్చారు. ప్రతి డివిజన్ లో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రోగ్రెస్ రిపోర్టును ఆన్ లైన్ లో పెడతామని, తమ పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించి ఎవరైనా తమను ప్రశ్నించవచ్చని సుజనా స్పష్టం చేశారు. శుక్రవారం 50 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పడాల గంగాధర్ జనసేన డివిజన్ అధ్యక్షులు రెడ్డిపల్లి గంగాధర్, టీడీపీ సీనియర్ నేత పీతా బుజ్జితో కలిసి కొత్తపేట గొల్లపాలెం గట్టు సాయిబాబా గుడి టైలర్ పేట పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజ్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. సుజనాకు స్థానికులు తమ సమస్యలను మొరపెట్టుకున్నారు. కొండ ప్రాంతాల్లో తాము పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఇళ్ళ రిజిస్ట్రేషన్ల విషయంలో వైసీపీ ప్రభుత్వం తమను మోసం చేసిందని వాపోయారు. మురుగునీరు, మంచినీరు కలిసి వస్తున్నాయని మొరపెట్టుకున్నారు. స్థానికుల సమస్యలు విని సుజనా చలించిపోయారు. స్థానికుల పరిస్థితి కలచివేస్తోందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన సమస్యల పరిష్కారానికి కార్యాచరణను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రధాన సమస్యలను వంద రోజుల్లో పరిష్కరించి చూపుతానన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే నిజమైన అభివృద్ధి ఎలా ఉంటుందో చూపుతామన్నారు. మోదీని కూడా తీసుకొచ్చి ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తామన్నారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా చేస్తామని, ప్రసూతి ఆస్పత్రిని నిర్మిస్తామని, ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు ముందుగా ట్రక్ టెర్మినల్ నిర్మాణంతో కొంతవరకు తగ్గిస్తామని అక్కడ నుంచి చిన్న వాహనాల ద్వారా లోపలకు సరుకులు తెచ్చే ఏర్పాట్లు చేస్తామని వివరించారు. ముస్లింలను రెచ్చగొడుతూ వైసీపీ రాజకీయ పబ్బం గడువుకుంటోందని దుయ్యబట్టారు. వైసీపీ మాటలను నమ్మవద్దని, ప్రచారాలను తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందవద్దని, అందరికీ అండగా ఉంటానని సుజనా భరోసా ఇచ్చారు. హామీలు ఇచ్చి గెలిచిన ప్రజా ప్రతినిధి, వాటిని అమలు చేయకపోతే రీకాల్ ఉండాలనేది తన అభిప్రాయమని సుజనా మరోసారి వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సుజనా చౌదరి నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించారని టీడీపీ సీనియర్ నేత నాగుల్ మీరా అన్నారు. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిని వెల్లంపల్లి శ్రీనివాసరావు, కేశినేని నాని విస్మరించారని, వీరికి స్థానిక ప్రాంతాల పేర్లే తెలియని ఎద్దేవా చేశారు. మోదీ, చంద్రబాబుతో సత్సంబంధాలు కలిగిన సుజనాని గెలిపించుకుంటే విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని ప్రజలందరూ ఆశీర్వదించాలని నాగుల్ మీరా విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో దొంగలుపడ్డారు...కాపాడుకుందాం

● నేను అభివృద్ధికి బ్రాండ్...జగన్ నేరాలు, ఘోరాలకు బ్రాండ్ ● ప్రజలకు ఏం చేస్తాడో చెప్పలేక జగన్ చేతులెత్తేశారు ● కూటమి మేనిఫెస్టో సూపర్ హిట్...వైసీపీ మేనిఫెస్టే ఫట్ ● బ్యాండేజ్ తీయకుండా డ్రామాలు చేద్దామనుకున్నాడు..ప్రజల హేళనతో తీసేశాడు ● ఆత్మకూరు ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు


ఆత్మకూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి రాష్ట్రంలో దొంగలు పడ్డారని, అందరం కలిసి కాపాడుకుందామని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలువునిచ్చారు. రాష్ట్రానికి ఏం చేస్తాడో చెప్పలేక జగన్మోహన్ రెడ్డి చేతులెత్తేశాడని అన్నారు. నెల్లూరు జిల్లా, ఆత్మకూరులో శనివారం ప్రజాగళం సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత కీలకమైన ఎన్నికలు మన భవిష్యత్ ను మార్చబోతున్నాయి. ఇప్పటి వరకు 54 సభల్లో పాల్గొన్నాను. ప్రతి సభలోను రాతి యుగం పోయి స్వర్ణయుగం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. కూటమి వస్తే అభివృద్ధి జగన్ వస్తే అరాచకం. ఐదేళ్లు ప్రజలు ప్రశాంతంగా లేరు. జీవితాలన్ని తారుమారయ్యాయి. సైకో జగన్, ఏ2 విజయ్ సాయి రెడ్డి, పెద్దిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల తప్ప మరెవ్వరూ బాగుపడలేదు. మన మేనిఫెస్టో సూపర్ సిక్స్. ఇంత కంటే నేను చెయ్యలేనని జగన్ చేతులెత్తేశాడు. ఒక నాయకుడికి దక్షత ఉండాలి, సంపద సృష్టించాలి దానిని ప్రజలకు పంచాలి. కాని జగన్ రెడ్డి తెలుగు జాతికి ద్రోహం చేసిన వ్యక్తి. యువతకు ఉద్యోగాలు వచ్చాయా? జాబ్ క్యాలండర్ వచ్చిందా? డీఎస్సీ, పెట్టాడా? పరిశ్రమలు వచ్చాయా? కాని జాబు రావాలంటే బాబు రావాలి. గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలన్నారు.

**చంద్రబాబు అంటే అభివృద్ధికి...జగన్ అంటే ఘోరాలకు బ్రాండ్**

చంద్రబాబు అంటే ఒక బ్రాండ్. అభివృద్ధి చేసి చూపించాను. అభివృద్ధి జరిగితే ప్రభుత్వానికి ఆదాయం. వాటితో సంక్షేమం చేయవచ్చు. ఇది ఆర్థిక వ్యవస్థలో రహస్యం. కాని జగన్ ఎక్కడ చదువుకున్నాడో తెలియదు. నేరాలు, ఘోరాలు చేయడంలో పీహెచ్ డీ చేశారు. మన ఆస్తులపై జగన్ బొమ్మ ఎలా వేసుకుంటారు. మీ పొలంలోను ఆయనే బొమ్మ. ప్రజల భూములన్ని కంప్యూటరైజ్ చేస్తామంటున్నారు. పట్టాదారు పుస్తకం, అడంగల్ ఉండదు. కాని వాటి కీ మాత్రం జగన్ దగ్గర ఉంటుంది. మీ ఆస్థికి భద్రత కావాలా లేదా? బ్రిటిష్ కాలం నుంచి ఆస్థి అనేది హక్కు. కాని నేడు రికార్డులు మార్చేందుకు కుట్ర చేస్తున్నారు. ఒంటిమిట్టలో పేద రైతుకు 4 ఎకరాలు ఉన్నాయి.వాటిని అమ్మి అప్పులు తీర్చుకుందామని అనుకుంటే కాగితాలు ఆయన పేరు లేదు. ఊరూరా తిరిగినా పని కాకపోవడంతో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఆ తరువాత ఆయన కుటుంబం కూడా ఆత్మహత్య చేసుకుంది. రాష్ట్రంలో అరాచకం జరుగుతుంది, చిన్న పిల్లలతో గంజాయి అమ్మిస్తున్నారని ఢిల్లీలో శ్రీ లక్ష్మీ అనే మహిళ బొటన వేలు కట్ చేసుకుంది. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే మన తల మనమే నరుక్కోవాల్సిన పరిస్థితి వస్తుంది. ఆనం రాంనారాయణ రెడ్డి అభివృద్ధి చేసి నిరూపించిన వ్యక్తి. మళ్లీ ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేయాలి. వేం రెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవాభావంతో పని చేసే వ్యక్తి. సంపాదించిన డబ్బులు ప్రజలకు ఖర్చు చేసే వ్యక్తి. ఆయనకు వ్యతిరేకంగా పోటీ చేసిన వ్యక్తి మనకు అవసరమా? ప్రభాకర్ రెడ్డికి ఓటు వేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుంది. మీ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయన్నారు.

**సోమశిల ఆప్రాన్ ప్రమాదంలో పడ్డా పట్టించుకోలేదు**

ఈ ప్రాంతానికి నీళ్లు వచ్చాయా? జగన్ ఉంటే నీళ్లు వస్తాయా? సోమశిల ప్రాజెక్టు 36 నుంచి 78 టీఎంసీలకు పెంచిన వ్యక్తి ఎన్టీఆర్. కండలేరు ప్రాజెక్టు కట్టి ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా దాదావు 146 టీఎంసీలతో పెన్నా డెల్టాతో సుస్థిరం చేసిన పార్టీ టీడీపీ. తెలుగు గంగ నీళ్లు చెన్నైకి వెళ్లే ముందు సోమశిలకు రావాలి కండలేరు నిండిన తరువాతే చెన్నైకి తీసుకుపోవాలని ఎన్టీఆర్ చొరవ చూపించారు. శ్రీశైలం నుంచి 45 టీఎంసీలు నీళ్లు తీసుకువచ్చాను. ఎప్రాన్ ప్రాజెక్టుకు రూ.95 కోట్లు ఖర్చు అవుతుంది. రేవు వరదలకు ఆ ప్రాజెక్టు కొట్టుకుపోతే ఏంటి పరిస్థితి. వ్యవసాయ శాఖా మంత్రి గనుల మీద ఉన్న శ్రద్ధ సేద్యం మీద లేదు. కాల్వలు పూడిపోయాయి. నీళ్లు పోయే పరిస్థితి. చివరి భూములకు నీళ్లు రావడం లేదు. కరోనాలో అందరూ లాక్ డౌన్ లో ఉంటే రైతన్న సేద్యం చేసి దేశానికి అన్నం పెట్టాడు. అలాంటి పరిస్థితిలో 860 కేజీల వుట్టికి 160 కేజీలు ధాన్యం మంత్రి దోచుకున్నారు. రైతు భరోసాను రూ.12,500 హామీనిచ్చి దానిని రూ.7,500 కి తగ్గించారు. కాని మనం రూ.20వేలు అన్నదాతకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. సబ్సిడీలో యంత్రాలు, పనిముట్లు ఇస్తాం. ఆధునీకరణలో డ్రోన్స్ వచ్చాయి.



## టూరిజం మంత్రి ఎవరు?

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారని, ఇప్పుడు జగన్ ఐదేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్నారు, వీళ్లిద్దరి పాలనలో అరకులో ఏం కొంచెమైనా అభివృద్ధి జరిగిందా? అని షర్మిల ప్రశ్నించారు. జగన్ రూ.600 కోట్లలో టూరిజం డెవలప్ మెంట్ చేస్తానన్నారట కదా! రూ.600 కోట్లలో ఒక కోటి అయినా వచ్చిందా? టూరిజం డెవలప్ మెంట్ మినిస్టర్ ఎవరు?... రోజా అట కదా...! జబర్దస్త్ రోజా... ఆమె మాత్రం జబర్దస్త్ గా ఉండాలి... అరకు ఏమైనా ఫర్వాలేదు... ఆమె ఒక్కసారి కూడా ఇక్కడికి రాలేదట కదా! ఒక్క రూపాయి ఇచ్చిందీ లేదట... మరి ఎందుకన్నా వీళ్లకు ఓటేయాలి? అరకులో పర్యాటకం అభివృద్ధి జరిగుంటే ఎన్ని ఉద్యోగాలు వచ్చేవి, ఎన్ని అవకాశాలు ఏర్పడేవి! బీజేపీ వాళ్లు ఇక్కడ ట్రైబల్ యూనివర్సిటీ తెస్తాం అన్నారు... తెచ్చారా? ఇక్కడ మెడికల్ కాలేజీ అన్నారు... అదీ రాలేదు,

## చరిత్ర సృష్టించబోతున్న కలవపూడి శివ



పశ్చిమగోదావరి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఉండి నియోజకవర్గంపైనే చర్చ జరుగుతోంది. రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా సేవలందించిన ఉండి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి వేతుకూరి శివరామరాజు కలవపూడి శివ బరిలోకి దిగడంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనే చర్చకు దారి తీసింది. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా సుమారు 25 వేల మంది స్వచ్ఛందంగా ప్రజలు హాజరై మద్దతు పలకడంతో చరిత్ర సృష్టించబోతున్నారన్న చర్చ జరుగుతుంది. కలవపూడి శివ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఎటు చూసినా జనం... కేరింతలు కొడుతూ కదం తొక్కిన అభిమానులు.. నృత్య, వాయిద్యాలతో ఉండి నియోజకవర్గం దద్దరిల్లిపోయింది. ఉండి నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కలవపూడి శివ నామినేషన్ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. పెద్దసంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. మహిళలు, యువతీ, యువకులు ఆద్యంతం ఉత్సాహంగా పాల్గొన్నారు. కలవపూడి శివను చుస్తు కేరింతలు కొడుతూ, నృత్యాలు చేస్తూ కలవపూడి శివ ప్రయాణిస్తున్న వాహనానికి ముందు వెనక నడవడం చూస్తే, ఈ ఎన్నిక కలవపూడి శివకు వన్ సైడ్ అవుతుంది అన్నది అర్థమవుతోంది. ఇదంతా ఒక ఎత్తు అయితే, ఉండి నియోజకవర్గం లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన నెలల్లోనే క్యాడర్ అంతా తన వైపు తిప్పుకొని విజయ పదాన ముందుకు సాగుతూ ఉంటే ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ నామినేషన్ ఉత్సవ తీరును చూసి ప్రత్యర్థులకు కంటిమీద కునుకు లేకుండా పోతోందని చెప్పటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. వీటన్నిటికీ మించి నామినేషన్ పర్వాన్ని చూసిన చాలామంది ఉండి నియోజకవర్గంలో కలవపూడి శివ గెలువు ఖాయమంటూ మౌత్ టాక్ వినిపిస్తోంది. ఈ నామినేషన్ల పర్వం చూస్తుంటే టీడీపీ కంచుకోట బద్దలు అయినట్లే అంటున్నారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
28 ఏప్రిల్ 2024

సంపాదకీయం
editpage@suryaa.com

ప్రపంచ వ్యాప్తంగా విద్య ఉపాధి రంగాల్లో పురుషులతో మహిళలు పోటీ పడుతున్నారు. కానీ చాలా దేశాలలో ఇప్పటికీ స్త్రీ పురుషుల మధ్య అసమానతలు ఉన్నాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరం విడుదల చేసిన గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2023 , లింగ సమానత్వం యొక్క స్థితిని 146 దేశాలలో అంచనా వేసింది. సూచిక సున్న నుండి ఒకటి వరకూ స్కోర్లను అందించింది. ఒకటి పూర్తి లింగ సమానత్వాన్ని, సున్న పూర్తి అసమానతను సూచిస్తుంది. 0.912 స్కోర్తో ఐస్లాండ్ మొదటి స్థానంలో ఉండగా 0.879 , 0.863, 0.815 స్కోర్లతో వరుసగా నార్వే, ఫిన్లాండ్, స్వీడన్ దేశాలు తరువాత స్థానాల్లో నిలిచాయి. పని చేసే ప్రదేశంలో మహిళలు అనేక రకాల వేదింపులకు గురవుతున్నారు. ఇటీవల అంతర్జాతీయ సంస్థ (ఐయెల్ఒ) విడుదల చేసిన వృత్తి పరమెన రక్షణ మరియు ఆరోగ్యం నివేదిక పనిచేసే ప్రదేశంలో మహిళలు ఎదుర్కుంటున్న హింస, వేదింపులు (ఒ యస్ హెచ్)ను ఎత్తి చూపింది.

## స్త్రీలపై లైంగిక దాడులు ఆగేనా....???

ఉపాధిలో ఉన్న ప్రతి ఐదుగురిలో ఒకరు హింస, వేధింపులనకు గురవుతున్నట్లు తెలిపింది. ప్రయాణాల, పని, పర్యటనల, ఈవెంట్లు, డిజిటల్ కమ్యూనికేషన్ల, సామాజిక కార్యకలాపాల, ఇంటి ఆధారిత కార్యాలయాల సంబంధిత రంగాలలో ఈ సమస్య ఉందని నొక్కి చెప్పింది. అధ్యయనం చేసిన 25 దేశాలలో, కార్యాలయంలో హింస, వేధింపులకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలలో మూడింట రెండు వంతులు అమలులో ఉన్నాయని అధ్యయనం తెలిపింది. ఈ వేధింపులలో లైంగిక వేదింపులనేవి అతి ప్రధానమైనదే కాకుండా తీవ్ర ప్రమాదమినది. మహిళపై లైంగికదాడి చేసినా , చేయడానికి ప్రయత్నించినా, బలవంత పెట్టినా లేదా శారీరక సంబంధం అవసరం లేని అసభ్యకరమైన జోకులు, మాటలతో దుర్భాషలాడడం, పుకార్లు వ్యాప్తి చేయడం, ప్రతికూలమైన పని వాతావరణాన్ని సృష్టించడాన్ని, చేష్టలతో మానసికంగా ఇబ్బంది కలిగించడం లాంటి చర్యలును లైంగిక వేధింపుగా పరిగణించబడుతుంది. పనిచేసే ప్రదేశంలో మౌఖిక, దృశ్య, శారీరక వేధింపులు మొత్తం సంస్థకు హానికరమైన ప్రభావాలను కలిగించే తీవ్రమైన సమస్య. కార్యాలయంలో శారీరక వేధింపులు ఉద్యోగులపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. ఇది ప్రతికూలమైన పని వాతావరణాన్ని సృష్టించి నైతికత తగ్గడానికి దారితీయడమే కాకుండా ఉద్యోగులలో అధిక స్థాయి ఒత్తిడి ఆందోళనకు దారితీస్తుంది. శారీరక వేధింపులు ఉత్పాదకత తగ్గడానికి దారితీయవచ్చు. దీర్ఘకాలిక శారీరక లేదా మానసిక నష్టానికి కూడా దారితీయవచ్చు. సంస్థలు శారీరక వేధింపులను తీవ్రంగా పరిగణించడం వాటిని తగిన విధంగా పరిష్కరించడానికి విధానాలను కలిగి ఉండటం చాలా ముఖ్యం. భన్వారీ దేవి రాజస్థాన్లోని భతేరీకి చెందిన సామాజిక కార్యకర్త. రాజస్థాన్ ప్రభుత్వ మహిళా అభివృద్ధి కార్యక్రమంలో పని చేస్తున్నప్పుడు విధి నిర్వహణలో భాగంగా ఓ కుటుంబానికి చెందిన తొమ్మిది నెలల కుమార్తె వివాహాన్ని ఆమె ఆపేసింది. దీని ఫలితంగా ఆ కుటుంబానికి చెందిన ఒకరితో సహా అతని ఐదుగురు స్నేహితులు ఆమె భర్త ముందే సామూహిక అత్యాచారం చేశారు. దిగువ కోర్టులలో ఆమెకు న్యాయం జరగ లేదు. ఈ అన్యాయం విశాఖ సామూహిక వేదిక కింద సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేయడానికి అనేక మహిళా సంఘాలు మరయు స్వచ్ఛంద సంస్థలను ప్రేరేపించింది. భన్వరీదేవికి న్యాయం చేయాలని పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విశాఖ కేసు లేదా విశాఖ అండ్ అదర్స్ వర్సెస్ స్టేట్ ఆఫ్ రాజస్థాన్ అండ్ అదర్స్ (1997) కేసులో గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మైలురాయిలాంటిది. ఈ తీర్పు కార్యాలయంలో లైంగిక వేధింపుల సమస్యను ప్రస్తావించింది. వర్క్ప్లేస్లో లైంగిక వేధింపులు రాజ్యాంగ ఆర్టికల్స్ 14, 19 మరియు 21 ప్రకారం ప్రాథమిక హక్కులకు తీవ్రమైన ఉల్లంఘన అని పేర్కొంది. కార్యాలయంలో లైంగిక వేధింపులను నిరోధించడానికి విశాఖ మార్గదర్శకాలును గౌరవ సుప్రీం కోర్టు జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు మహిళలు ఎదుర్కొంటున్న కార్యాలయ ప్రమాదాలను పరిష్కరించాయి. యజమాని తమ ఉద్యోగులు వారి వ్యాపారం వల్ల ప్రభావితమైన ఇతరుల భద్రతను తప్పనిసరిగా నిర్ధారించాలని కోర్టునొక్కిచెప్పింది. ఇటువంటి సంఘటనలు రాజ్యాంగంలోని 14, 15, 21 ఆర్టికల్స్ కింద హామీ ఇచ్చిన లింగ సమానత్వం, జీవించే హక్కు, స్వేచ్ఛ యొక్క ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తాయని కోర్టు పేర్కొంది. ఇది పని చేసే ప్రదేశంలో లైంగిక వేధింపుల చట్టం 2013 నకు దారితీసింది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడీకి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO 258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# దేశంలో పెరుగుతున్న ఎన్నికల ఉత్సాహం

- ఎన్నికల సంఘం ఓటు అమ్ముకోకు అని ప్రచారం
- యన్. డి. ఏ. ఇండియా కూటమిల మధ్య పోటీ
- గెలుపు మీద దృష్టి సారించిన అన్ని పార్టీలు
- ఎవరు పీఠం ఎక్కిన మా బతుకులు మారవంటున్న ప్రజలు
- ఓటు వేస్తే మాకు ఏమి లాభమనే స్థాయికి ఓటర్లు

కనుమ ఎల్లారెడ్డి,
93915 23027.

భారత్లో ఎన్నికలు అంటేనే విశ్వమంతా ఎదురుచూస్తుంది. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో జరిగే ఎన్నికలు పలు దేశాలను ఆకర్షిస్తున్నాయి. ఇంకా కొన్ని రాష్ట్రాలలో శాసన సభకు కూడ ఎన్నికలు జరుగుతున్నాయి. శాసన సభ సరే అతి ముఖ్యమైన ఢిల్లీ పీఠం ఈసారి ఎవరిదోననే ఉత్కంట మొదలయింది. ప్రధానంగా యన్. డి. ఏ. ఇండియా కూటమిల మధ్య పోటీ ఉంది. మాదే గెలువు అని ఒక పార్టీ, ఈ సారి మాదే గెలువు అని మరో పార్టీ ఊదర గొడుతున్నాయి. ఎవరు ఏమి చెప్పినా ఓటరు ఏ వైపుకు మళ్లుతాడో చెప్పలేం. ఈ ఎన్నికలలో పాలక పార్టీ చాలా ధీమాగా ఉంది. కాంగ్రెస్ కూడ గెలువు మీద దృష్టి సారించి, ఈసారి మేము అధికారం లోకి వస్తాం అని చెప్పడం, దానికి తోడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాసి పెట్టుకోండి ప్రధాని రాహుల్ గాంధీ అని చెప్పడం గమనార్హం. మరో ప్రక్క నరేంద్ర మోదీ కే పట్టం అని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, జనసేన అధిపతి పవన్ కళ్యాణ గారు మోదీ కే అధికారం అని ప్రకటనలు చేస్తున్నారు. ఎవరు పీఠం ఎక్కిన మా బతుకులు మారవుగా అనే దృక్పథం తో ప్రజలు ఉన్నారు. అసలు ఏ ప్రభుత్వమైన మేలు చేసి ఉంటే ఇక ప్రచారమెందుకు. అభ్యర్థులు కూడ ఎటువంటి హామీలు లేకుండానే గెలుస్తారు. పార్టీకి మంచి పేరు ఉంటుంది. డబ్బు ప్రవాహం తగ్గుతుంది. ఎవరైనా ప్రచారం కు వస్తే మేము ఫలానా పార్టీ కి మాఓటు వేస్తాం, లేక ఫలానా వ్యక్తి కి ఓటు వేస్తాం అని దైర్యంగా చెప్పే పరిస్థితి రావాలి. అదే ప్రజా ప్రభుత్వం, అతనే ప్రజల నాయకుడు. అటువంటి పార్టీ కాని, నాయకులు కాని అరుదు. ఉన్నా ఏ కొన్ని పార్టీలు, నాయకులు మాత్రమే ఆగుపిస్తారు. కొంత మంది పార్టీ ని చూసి ఓట్లు వేస్తే, మరికొంత మంది వ్యక్తులను చూసి ఓటు వేస్తారు. మరి కొంత మంది వ్యక్తులు ఎవరైనా పార్టీనే చూసి ఓట్లు వేస్తారు. అయితే ఇప్పుడు భారత్ లో ఓట్ల పరిస్థితి పూర్తిగా మారి పోయింది. ఒకప్పుడు స్వచ్ఛందంగా ఓటు వేసి వచ్చే వారు, ఎటువంటి ప్రలోభాలు ఉండేవి కావు. నేడు అంతా మారిపోయింది. ఓటు వేస్తే మాకు ఏమి లాభం అనే స్థాయికి ఓటర్లు వచ్చారు. అందు నిమిత్తమే డబ్బు పంచుడు కార్యక్రమం చాలా రహస్యంగా జరుగుతోంది. దీనికి తోడు నాయకులు కూడ బాహటంగా ఎవరు డబ్బు ఇచ్చినా తీసుకోండి, ఓటు మాత్రం మాకే వేయండి అని పరోక్షంగా చెబుతున్నారు. దీనితో ఓటు ఉంటే డబ్బులు వస్తాయి అనే మాట జనాలలో బాగా నాటుకుపోయింది. ఇంతకు ముందు ఓటర్లకు ఎవరు డబ్బులు ఇచ్చిన దాఖలాలు లేవు. రాను, రాను పార్టీలు, వారి నాయకులే ఈ డబ్బులు ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టారు. ఇది నేరం అయినా ఎవరు జంకడం లేదు.

ఏదో ఒక సమయంలో ఆ యా పార్టీల నాయకులు మూడో కంటికి తెలియకుండా డబ్బులు పంపిణి చేస్తున్నారు. కొందరు పబ్లిక్ గా కూడ ఇస్తున్నారు. ఇవన్ని నేర మయ రాజకీయాలు. ఎన్నికల సంఘం ఇటువంటి పార్టీలను, అభ్యర్థులను రద్దు చేయాలి ఎక్కడైతే డబ్బు ప్రవాహం తో వ్యక్తులను పార్టీ అభ్యర్థులు ప్రలోభ పెడతారో ఆ నియోజక వర్గంలో పోటీ చేసే పార్టీ, అభ్యర్థిని రద్దు చేయాలి. కాని నిర్వాచన్ సదన్ అటువంటి పనికి పూనుకోదు. ఎందుకంటే భారత్ వంటి పెద్ద జనాభా కలిగిన దేశం లో ఇది సాధ్యపడదు. కేవలం అవి నేరం, అందుకు కఠిన శిక్ష ఉంటుంది అని ప్రకటన మాత్రమే వస్తుంది. మొత్తానికి ఓటర్ లోనే మార్పు రావాలి. అటువంటి ప్రకటన కూడ ఎన్నికల సంఘం ఇస్తుంది. ఓటు అమ్ముకోకు అని చెబుతుంది. దీనికి తోడు వివిధ సాహితి సంస్థలు ఎన్నికల గురించి, ఓటు గురించి కవితా గోష్టి ని కూడ జరుపుతూ ఉంటాయి. ఇక వివిధ దిన పత్రికలు మీ ఓటు ఎవరికి అని ప్రజల స్పందన తెలియజేయమని అడుగుతూ ఉంటాయి. నిబద్ధత, చిత్త శుద్ధి ఉన్న నాయకులకే మా ఓటు అని కొంత మంది మేధావులు చెబుతారు. కాని చదువుకున్న, చదువు రాకున్న వాళ్ళు మాత్రం మాకు డబ్బులు ఎవరు ఎక్కువ ఇస్తే వాళ్ళకే మా ఓటు అనే మాట వినిపిస్తోంది. ఇలా ఇంటింటికి డబ్బులు పంపిణి చేయడం వలన అటువంటి నాయకులు అధికారం లోకి వచ్చి అవినీతి పెరిగి పోతున్నది. ఏదయినా పని నిమిత్తం మనం నాయకుల దగ్గరకు వెళితే వాళ్ళు అనే మాట మీరేమి మాకు ఊరికే ఓటు వేశారా అని అంటారు. మనం డబ్బు తీసుకోకపోయినా వాళ్ళు అనేది ఆ మాటే. ఆ మాట వాళ్ళు అన్నప్పుడు మనసు చివ్వుక్కు మంటుంది. తరువాత ఐదు ఏళ్లకు అంతా మారిపోతుంది. ఏతా వాత ఓడిపోయేది ఓటరే. దేశం లో ఈసారి ప్రధాని ఎవరో అని అటు భారత్ ప్రజలు, యావత్ ప్రపంచం ఎదురు చూస్తోంది. విశ్వం లో భారత్ పై ఎక్కువ దృష్టి పెట్టిండేది పాకిస్తాన్, చైనా తరువాత మరి కొన్ని దేశాలు ఉన్నాయి కాని వాటి ప్రభావం అంతగా ఉండదు. ఎక్కువ గా పాక్ కు మనపై చూపు ఉంటుంది. రష్యా మనకు చిరకాల మిత్ర దేశం, ఇప్పుడిప్పుడే అగ్రదేశం కూడ. భారత్ ఎవరిని పోగొట్టుకోదు. విశ్వమంతా శాంతిగా ఉండాలి అని కోరుకుంటుంది. ఏ దేశం లో నైనా విపత్కర పరిణామాలు ఉంటే తన చేతనైనా సహాయం అందిస్తుంది. అటువంటి సహాయ, సహకారాలు అందించే దేశం విశ్వం లో భారత్ ఒక్కటే. అందుకే యావత్ ప్రపంచం భారత్ లో జరిగే





ఎన్నికలపై దృష్టి సారిస్తాయి. భారత్ లో అయితే పందెలకు కోదువ లేదు. డబ్బులు, ఇల్లుళ్లు, ఆస్తులు పణంగా పెడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. దీని వల్ల కుటుంబాలు నష్ట పోతాయి. వారి ఆర్థిక స్థితి దిగజారుతుంది. భారత్ లో ఈ జాడ్యాం విపరీతంగా ఉంది. భారత్ లో పార్లమెంటు కు ఎన్నికలు అంటూనే నాయకులు డబ్బు సర్దుకుంటారు, విచ్చల విడిగా ఖర్చు పెడతారు. ఆ డబ్బుతో ఏకంగా ఒక చిన్న దేశాన్ని బాగు చేయవచ్చు. అసలు ఎన్నికలలోనే సంస్కరణలు తీసుకు రావాలి. నామినేషన్ మాత్రమే నాయకులు వేయాలి, ఎక్కడా పార్టీ జెండాలు కాని, ప్రచారాలు కాని నాయకులు కాని కనపడరాదు. మాములు పరిస్థితులే ఉండాలి. అప్పుడు డబ్బు ఆదా అవుతుంది. మంచి చేసే వ్యక్తికి, పార్టీకి జనాలే ఓట్లు వేస్తారు. అంతే కాని నాయకులు ఇళ్ళు, ఇళ్ళు తిరుగుతూ ఓటు అడగడం బాగాలేదు. అది ఓటరు ఇష్టం. భారత్ లో ఎన్నికలు ఓ ప్రహాసనం కాబట్టి డబ్బు వెదజల్లాలిసిందే. భారత్ లో డబ్బే ముఖ్యం. నాయకులు కాదు, పార్టీలు కాదు. డబ్బు ఉన్న వాడిదే ఇక్కడ అధికారం. ఈ విషయం అన్ని పార్టీలకు తెలుసు. ఎన్నికల సంఘానికి కూడ అవగతమే. ఒక పార్టీకి కాని, అభ్యర్థికి కాని వ్యతిరేకంగా మాట్లాడితే అటువంటి వారు అవుట్. అందుకే ప్రజలు ఎవరు వచ్చినా సరే అని అంటారు. సమస్యాత్మక నియోజక వర్గం లో అయితే దాడులు, మరణాలు కూడ సంభవిస్తాయి. అందుకనే ఓటు ఎవరికీ అని చెప్పరు. ఏది ఏమైనా భారత్ లో ఎన్నికల వేడి, భానుడి వేడి కలసి సెగలు పుట్టిస్తున్నాయి. మరి ఓటరు దేవుడు ఢిల్లీ కి ఎవరికీ పట్టం కడతాడో, రాష్టాల అసెంబ్లీ కి ఎవరికీ అందలం కట్ట పెడతాడో జూన్ నాలుగు వరకు ఆగాల్సిందే.

# కూటమిపై ముస్లిం రిజర్వేషన్ల పోటు

- అమిత్ షా మాటల తీరు ప్రభావం చూపే ఆస్కారం
- ముస్లిం మైనార్టీలపై షా మాటలు ప్రభావం కచ్చితం
- మతపరమైన రిజర్వేషన్లపై తేనె తుట్టను కదిలించిన యవ్వారం
- బిజేపికి వ్యతిరేకంగా కదులుతున్న వ్యవహారం

కైలసాని శివప్రసాద్
9440203999

తెలుగుదేశం,జనసేన,భారతీయ జనతా పార్టీల కూటమికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లీం రిజర్వేషన్ల అంశం గుదిబండగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ జాతీయ అగ్రనేతలైన ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జె.పి.నడ్డా, రాజ్ నాధ్ సింగ్, పీయూష్ లాంటి వారు తాము గ్రెస్ పార్టీ ముస్లీములకు దోచిపెట్టాలని చూస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2009 లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ముస్లీముల గురించి చేసిన వ్యాఖ్యలను మరియు అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లీములకు కేటాయించిన నాలుగు శాతం రిజర్వేషన్లను ఈ సంధర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఉటంకించడం గమనార్హం. అదేవిధంగా బిజెపి అధికారంలోకి వస్తే ముస్లీం రిజర్వేషన్లు తొలగిస్తామని రెండు రోజుల క్రితం తెలంగాణా రాష్ట్రంలో అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ లో పీయూష్ గోయల్ లు వ్యాఖ్యానించారు. ముస్లీములలో పేద వారుగా ఉన్న వారందరిని ఆదుకోవాలని, అటువంటి పేద ముస్లీములకు దేశ సంపదపై మొదటి హక్కు ఉంటుందని 2009 లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ వ్యాఖ్యలు చేశారు. మన్మోహన్ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యల తరువాత దేశంలో 2014 మరియు 2019 లో పార్లమెంటుకు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో మోడీతో పాటూ ఏ ఇతర బిజెపి జాతీయ నాయకుడూ మన్మోహన్ సింగ్ ముస్లీముల గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తావించిన ధాఖలాలు లేవు. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల సమయంలో బిజెపి అగ్ర నేతలంతా మూకుమ్మడిగా పదిహేను సంవత్సరాల క్రితం మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఎన్నికల బహిరంగ సభలలో ప్రస్తావించడం పరిశీలిస్తే భారతీయ జనతా పార్టీ బలహీనపడిందనే అనుమానాలు ప్రజలలో తలెత్తుతున్నాయి. అదేసమయంలో బిజెపి మత రాజకీయాలకు మళ్ళీ తెరదీసిందనే అనుమానాలు కూడా ప్రజలకు కలుగుతుండడం గమనార్హం. ఉత్తరాదిన మత రాజకీయాలకు ప్రాముఖ్యత ఉంటుందని గతంలో అనేక పర్యాయాలు రుజువు అయ్యాయి. కానీ దక్షిణాదిన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత రాజకీయాలకు తావు లేదు అనేది నిర్వివాదాంశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుల రాజకీయాలకు పెట్టింది పేరు. అయినా మత రాజకీయాలకు పెద్ద పీఠ వేసే బీజేపీతో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందంటే దానికి అనేక కారణాలు ఉన్నాయి. భవిష్యత్తు రాజకీయ పరిణామాల దృష్ట్యా కేంద్రంలో అండ కొరకే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బీజేపీతో పొత్తు పెట్టుకుందని కచ్చితంగా చెప్పవచ్చు. తెలుగుదేశం పార్టీకి చెందిన అధిక భాగం కార్యకర్తలు మరియు నాయకులలో బిజెపి తో పొత్తు పెట్టుకోవడంపై అసంతృప్తి ఉంది. అధినేత నారా చంద్రబాబు నాయుడు స్వయంగా చొరవతీసుకుని వెంటపడి బీజేపీతో పొత్తు పెట్టుకోవడంతో ఆపార్టీ కార్యకర్తలు, నాయకులు తమ అసంతృప్తిని మనసులోనే పెట్టుకుని కుమిలి పోతున్నారు. బిజెపి కి ఆరు పార్లమెంటు స్థానాలు కేటాయించడాన్ని కూడా టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేకున్నారు. రాజధాని లేకుండా కట్టుబట్టలతో నదిరోడ్డుపై నిలబడ్డ రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేకహోదా, రైల్వే జోన్ లాంటి అనేక ముఖ్యమైన విభజన హామీలు పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉండి కూడా అమలు చేయకపోవడం మరియు 32 మంది ప్రాణాలు కోల్పోవడంతో వచ్చిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు పరం చేయడం లాంటి విషయాల వలన రాష్ట్ర ప్రజలలో బిజెపి పట్ల ఏర్పడిన వ్యతిరేకతే దానికి ప్రధాన కారణం. అదేసమయంలో ఎన్నికల జరుగుతున్న తరుణంలో ముస్లీముల విషయంలో



బిజెపి అనుసరిస్తున్న వైఖరి తెలుగుదేశం పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి ప్రధాన రాజకీయ ప్రత్యర్ధి పార్టీ అయిన వై. సి. పి కి ఈ పరిణామం కలసి వచ్చే అంశంగా మారింది. రాష్ట్రంలో ముస్లీములు పది శాతం పైగా ఉన్నారు. వారిలో అధికభాగం వై. యస్. ఆర్. కాంగ్రెస్స్ పార్టీ వైపు ఉన్నారు. ముస్లీములను రాష్ట్రంలో వై. యస్. ఆర్. కాంగ్రెస్స్ పార్టీ ప్రధాన ఓటు బ్యాంకుగా చెప్పవచ్చు. తెలుగుదేశం,జనసేన పార్టీలలో ముస్లీములు కొద్ది శాతం మాత్రమే ఉన్నారు. బిజెపి తాము అధికారంలోకి వస్తే ముస్లీం రిజర్వేషన్లు తొలగిస్తామని చెవుతుండడంతో టిడిపి,జనసేన పార్టీలలో ప్రస్తుతం ఉన్న ముస్లీములు కూడా కూటమికి ఓట్లు వేసే పరిస్తితి కనిపించడం లేదు. అదేవిధంగా వై.సి.పి లో ఉండి ఆ పార్టీపై అసంతృప్తితో ఉన్న ముస్లీంలు కూడా ప్రస్తుత పరిస్తితులలో ఆ పార్టీ వదలి టీడీపీకి వచ్చే అవకాశం లేదు. ప్రధాని నరేంద్ర మోడీ మే 3,4 తేదీలలో రెండు రోజుల పాటూ రాష్ట్రంలో పర్యటించి పలు ఎన్నికల బహిరంగ సభలలో ప్రసంగించనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ లో ముస్లీం రిజర్వేషన్ల విషయం ప్రస్తావించినా, ప్రస్తావించక పోయినా కూటమికి ప్రత్యేకంగా ఒరిగేదేమీ లేదు. ఇప్పటికే కూటమికి ముస్లీముల విషయంలో జరగాల్సిన నష్టం జరిగిపోయింది. యన్.డి.ఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిజెపి కి దశ,దిశ నిర్దేశించే ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షా ల వ్యాఖ్యల ప్రకారం ముస్లీములకు రిజర్వేషన్లు తొలగిస్తారని ముస్లీం ప్రజలలోకి బలంగా వెళ్ళింది. ఈ సమస్యను తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు ఎలా అధిగమిస్తారో అంతుచిక్కని అంశం.

# ముస్లిం మైనార్టీలు మోడీకే మద్దతు

షేక్ షాజహాన్, బిజెపి రాష్ట్ర మైనార్టీ నాయకులు
9490150040

మోడీ తోనే ప్రపంచంలో భారత దేశాన్ని గౌరవం పెరిగిందని పెరుగుతుంది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కాశ్మీర్ కు రాష్ట్ర హోదా, త్రివుల్ తలాక్ బిల్లు తీసుకువచ్చి ముస్లిం మైనార్టీ మహిళల జీవితాలలో వెలుగు నింపారు. భారతీయులు గర్వంగా ప్రపంచ దేశాలలో తలెత్తుకొని జీవిస్తున్నారు. మీరు సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు, ప్రధాని మోదీ గురించి చెప్పక తప్పదు. ఎన్ని అబద్దాలు ఆడైనా అధికారంలోకి రావాలనే ఆశ తప్పించి, అమలు చేయగలిగే హామీలు కావన్నారు. టాయిలెట్లు కట్టించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడిన గొప్ప వ్యక్తి నరేంద్రమోదీ. 50 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడూ ఈ మహిళల బాధను అర్థం చేసుకోలేదు. గతంలో కేసీఆర్ కూడా రాష్ట్రఆదాయాన్ని లెక్క చేయకుండా లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రైతులకు ఎక్కడా అప్పు పుట్టలేదు. డ్రైనేజ్ సంపుల్లో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న వారిని ఆ తెలియజేశాను. అణచివేతకు గురయ్యే వారికి, ఆకలితో అలమటించేవాడికి, పేదలకు, ఆశా వర్కర్లకు, గ్రామ కార్యదర్శులకు, ఆర్టీసీ సంఘాలకు నేను సంఘీభావం తెలియజేశాను. అధికారంలో ఉన్నా, లేకున్నా వారి కోసం కొట్లాడే వాడిని. పదవుల కోసం పెదవులు మూసుకుని కూర్చునే పద్ధతి నాది కాదుజీఎస్టీ పే సంఖ్యను పెంచండి, ఎక్కువ మంది కట్టడం వల్ల ట్యాక్స్ ఎక్కువ వస్తుంది కానీ, తక్కువ మంది ఎక్కువ ట్యాక్స్ కట్టడం వలన లాభం లేదని నాడే నేను వాదించా. దేశ సంపద, దేశంలోనే ఉండే విధానం అమలులోకి వచ్చింది. గత ప్రభుత్వాల కాలంలో నల్లధనం విదేశాలకు తరలి పోయేది. నేడు ప్రతీ ఒక్కరూ సోషల్ మీడియా ద్వారా ప్రపంచంలో ఏం జరుగుతోందో తెలుసుకోగలుగుతున్నారు. సంపాదించిన మొత్తంలో ఐటీ వారికి ఇన్కమ్టాక్స్ తగ్గించే విధానం ఉందా అని అడుగుతున్నారు. వీరి డిమాండ్కు నేను సానుకూలంగా స్పందిస్తానని మాట ఇస్తున్నాను. దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మళ్లీ డిమాండులు వస్తున్నాయి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల విషయంలో సామాన్య ప్రజలకు చక్కటి అవగాహన ఉంది. మోడీ గ్రామీణ ప్రాంతాలలో కూడా మౌలిక వసతులు ఎంతగానో అభివృద్ధి చేశారు. స్వచ్ఛ భారత్ ద్వారా 12 కోట్ల ఇళ్లలో టాయిలెట్స్ కట్టించారు. నరేంద్ర మోడీ గత పదేళ్ల కాలంలో 3 మాత్రమే ఉన్న ఎయిమ్స్ ఆసుపత్రులు నేడు దేశంలో 19కి పెరిగాయి. రోడ్లు, రైల్వేలు, ఎయిర్ పోర్టులు, ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయి. ఈ మధ్య జరిగిన జీ-20 సమావేశాలలో భారత్కు లభించిన గౌరవం మీకు తెలిసిందేనన్నారు. భారతదేశంలో మరెక్కడా లేని సేవింగ్స్ విధానం ఉంది. కరోనా సమయంలో అదే మనలని కాపాడింది. పొదుపును పాటిస్తూ, ఇంత గడ్డు కాలంలో కూడా 11 వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత దేశం నేడు ఐదవ స్థానానికి వచ్చింది. మరోసారి ప్రధాని మోదీని గెలిపిస్తే 3 వస్థానానికి చేరుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే మీలాంటి వారంతా మళ్ళీ మోడీని ప్రధానిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

# పరిపూర్ణానందకు రాజాకీయాలెందుకు?

నార్నె వెంకటసుబ్బయ్య
9290617819

సన్యాసులంటే ముక్కుమూసుకొని అడవులలో తిరుగుతూ , దొరికిన ఆకులము తింటు ఇహసుఖాలను వదలి జీవితం గడిపేవాడిని సన్యాసి అంటారు. కామక్రోద మద మాత్సర్యాలను వదిలామంటారు. మరి నేను హిందూపూర్ పార్లమెంటుసభ్యునిగా పోటీ చేస్తాను అనిచెప్పుకొని తిరిగే ఈ పరిపూర్ణానంద సన్యాసి ఎలా అవుతాడు ? పైగా ఈయనకు కళ్ళు కనపడని అమ్మ యున్నదట . కళ్ళు కనపడని తల్లిని ఎవరుచుస్తారు ?

తల్లిని వదలి రాజకీయాలబాట పట్టిన ఈయన సన్యాసా..కాదుకాదు దొంగసన్యాసి. పయిగా ఈయన గారికిఒక ఛానల్ కుడా ఉంది. ఓట్లు కొనుక్కోవాలి. ఓటుకి సారాయిపోయ్యాలి. అయితే ఈయనగారు మతం ట్రంప్పు వదులుతాడేమో ! మనుషులమద్య మతోన్మాదం రెచ్చగొట్టి ఓట్లు పొందాలని చూస్తున్నాడు . కరోనాకాలంలో ఈయనగారు నెయ్యితో సూర్యనమస్కారం చేస్తూ ఇంట్లోకూరుచుంటే కరోనా పోతుందనికూడా చెప్పాడు . ఇలాంటి మతోన్మాది , అజ్ఞాని రాజకీయాలలోకి వస్తే దేశం భష్టుబట్టిపోతుంది. ఇలాంటివారిని అరెస్టుచేసి జైల్లలోపెట్టాలి. సన్యాసి అయినవాడు ఆకలేస్తే భిక్షాటన చెయ్యాలి. అదిలేక పోతే చెట్టుకాయలు కోసుకతినాలి. అవీ దొరక్క పోతే నీళ్ళుతాగి మూసుకొని పడుకోవాలి. పడుకోవాలనుకుంటే కటిక నెలమీద పడుకోవాలి . సన్యాసుల ఆచరణ ఇలావుండాలి. మరిఈరోజు సన్యాసులనుకుంటున్నవారు ఎలాఉంటున్నారు ? వెలకోట్ల రూపాయలు , వందలాదిఎకరాలభూములు , రాజమందిరాలను తలపించె ఆశ్రమాలూ , ఏసీ కారులు , విమానాలలో ప్రయాణాలు , ప్రశ్నించినవారిమీద బూతులూ .....వీళ్లు సన్యాసులా ! పూర్వము మునులు అనబడేవారు కుటుంబాలనువదలి అడవులలో ఉండేవారు , మరి మెము వారివారసులం అనిచెప్పుకునే వీరు దొంగసన్యాసులు. అందునా రాజకీయాలలోకి వస్తారట. వీరికీ తగినబుద్ధిచెప్పాలి. మేముసన్యాసులం అనిచూవుకోని తిరిగే యిలాంటి దొంగబాబాలు , దొంగసన్యాసులు చాలామంది ఉన్నారు .వారిలో విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపనంద , వరదయ్యపాలెం కల్కి , దొంగరామదూత , కోడిని తింటె కోడిలక్షణము వస్తుందని చెప్పె చినజియ్యరు వీళ్ళందరూ ఇదేబాపతు. ఇలాంటివారిని సమాజం దూరముగా పెట్టాలి . లేనిఎడల సమాజం చెడిపోతుంది.




# కాంగ్రెస్ సర్కార్ వల్లే కరెంటు పోతుంది

## నేను భోజనం చేస్తుంటే రెండుసార్లు కరెంట్ పోయింది.. కేసీఆర్ ట్వీట్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కేసీఆర్ ఎక్స్ ఖాతాను తెరిచిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహబూబ్ నగర్లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో తాను భోజనం చేస్తుండగా రెండుసార్లు కరెంట్ పోయిందని పేర్కొన్నారు. ఎక్స్లో చేరిన తర్వాత ఆయన వరుసగా మూడు ట్వీట్లు పెట్టారు. మొదట, బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.
తన బస్సు యాత్ర గురించి రెండో ట్వీట్ చేశారు. బస్సు యాత్రను దిగ్విజయం చేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు, అభిమాన ప్రజలందరికీ అభినందనలు, ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఇదే ఊపుతో బస్సు యాత్రను ముందుకు కొనసాగిద్దామని... పార్లమెంటు ఎన్నికల్లో గొప్ప విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. మూడో ట్వీట్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'తెలంగాణ రాష్ట్రంలో చాలా చిత్రవిచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి.
నేను గంట క్రితం మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గారు, మరియు మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారి ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండు సార్లు కరెంటు పోయింది. ప్రతి రోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కరెంటు పోవడం లేదని ఊదరగొడుతున్నారు. నాతోపాటు ఉన్న మాజీ శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాల్లో రోజుకు పదిసార్లు కరెంటు పోతున్నదని ఈ సందర్భంగా నాకు చెప్పారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పరిపాలనా వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుంది? రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలి' అని ట్వీట్ చేశారు.

# ముచ్చటగా మూడోసారి మోడీని ప్రధానిని చేద్దాం

- దేశ ప్రజలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పిలుపు
- పోర్ బందరులో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా



పోర్ బందర్ : వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పిలువునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనసుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు.

అయితే కాశ్మీర్కు సంబంధించిన ఆర్టికల్ 370ని బీజేపీ రద్దు చేసిందని.. అయితే ఆ ఆర్టికల్ రద్దును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాశ్మీర్లో రక్త ప్రవాహం కోసమే రాహుల్ ఈ విధంగా వ్యవహరించారని అమిత్ షా ఆరోపించారు. గత అయిదేళ్లలో కాశ్మీర్లో ఒక్క రక్తపాత ఘటన కూడా చోటు చేసుకోలేదని అమిత్ షా ఈ సందర్భంగా ఉదాహరించారు. అలాగే దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ పని చేస్తున్నారనీ వివరించారు. అలాగే ప్రధానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశంలో ఎలా ఉంది, మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఓ సారి ఆలోచించాలని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ఇక భారత్లో పుల్వామా, యూరీ ఘటనలకు పాక్ దుశ్చర్యలకు పాల్పడితే.. భారత్ మాత్రం సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆ దేశానికి జవాబు ఇచ్చిందని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పాలనలో భారత్ ఆర్థిక పరిస్థితి 11వ స్థానంలో ఉండేదని.. కానీ మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ ఆర్థిక పరిస్థితి 5వ స్థానానికి ఎగబాకిందన్నారు. అదీ కూడా కేవలం 10 ఏళ్లలోనే అని అమిత్ షా గుర్తు చేశారు. ప్రధానిగా మోదీకి మరో అవకాశం ఇస్తే.. భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద శక్తిగా ఆవతరింప చేస్తారని.. అందుకు తాను గ్యారంటీ అని అమిత్ షా స్పష్టం చేశారు.

# 400 స్థానాల్లో గెలిస్తే రిజర్వేషన్లు రద్దు బీజేపీ కుట్ర

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ
- దేశాన్ని రిజర్వేషన్ రహిత హిందూ దేశంగా మార్చాలనేది బీజేపీ కుట్ర అన్న రేవంత్ రెడ్డి
- రిజర్వేషన్ రద్దుపై కిషన్ రెడ్డి, ఈటల, కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్న



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 400 లోక్ సభ స్థానాల్లో గెలిస్తే ఎవరి అవసరం లేకుండా రిజర్వేషన్లను రద్దు చేయవచ్చుననేది బీజేపీ కుట్ర అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఎస్సీ, ఎస్టీలకు సరైన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. 2025తో ఆరెస్సెస్ను స్థాపించి వందేళ్లవుతుందన్నారు. ఈలోగా భారత్ను రిజర్వేషన్ రహిత... హిందూదేశంగా మార్చాలని ఆరెస్సెస్ ఎప్పుడో చెప్పిందన్నారు. ఇందుకోసమే బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బలహీనవర్గాలపై మోదీ, అమిత్ షా సర్జికల్ స్ట్రైక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.

**ఆరెస్సెస్ భావజాలం...**

మనువాదభావజాలం కోసం బీజేపీ 400 సీట్లు కోరుతోందని మండిపడ్డారు. రిజర్వేషన్లను రద్దు చేసి హిందూ దేశంగా మార్చాలనేది బీజేపీ కుటిలయత్నమన్నారు. బీసీ రిజర్వేషన్లు పెరగాలంటే జనాభా లెక్క కావాలని... అందుకు కాంగ్రెస్ సిద్ధమన్నారు.

కానీ ఏదో రకంగా రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. కాంగ్రెస్ ప్రశ్నలకు మోదీ, అమిత్ షాలు సమాధానం చెప్పడం లేదన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు. కేసీఆర్ కూడా రిజర్వేషన్ల రద్దు అంశంపై మాట్లాడటం లేదన్నారు. జైల్లో ఉన్న బిడ్డ కోసం బీజేపీకి సహకరిస్తున్నారని ఆరోపించారు.

రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి, పోవాలంటే బీజేపీకి ఓటు వేయాలన్నారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి సాక్షిగా చెబుతున్నానని... పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తానని పునరుద్ఘాటించారు. హరీశ్ రావులాంటి వ్యక్తులు రాజీనామా చేస్తే పీడ పోతుందన్నారు.

## హరీశ్ రావు బీఆర్ఎస్‌లో ఏక్‌నాథ్ షిండే కావడం ఖాయం

- కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి లక్ష కోట్ల రూపాయలను నీళ్లలో పోసింది సరిపోలేదా? అని ఆగ్రహం
- కాంగ్రెస్ అంటేనే గ్యారెంటీ... గ్యారెంటీ అంటే కాంగ్రెస్ అని వ్యాఖ్య
- కేసీఆర్ ఎన్నికల సమయాల్లోనే బయటకు వస్తాడని విమర్శ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడితే దిగిపో రాజీనామా అని మాట్లాడుతున్నారనీ బీఆర్ఎస్ పార్టీలో ఆయన మరో ఏక్ నాథ్ షిండే కావడం ఖాయమని మంత్రి సీతక్క విమర్శించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ హరీశ్ రావుకు పదవీ కాంక్ష అంటే ఏమిటో తెలిసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి లక్ష కోట్ల రూపాయలను నీళ్లలో పోసింది సరిపోలేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటేనే గ్యారెంటీ గ్యారెంటీ అంటేనే కాంగ్రెస్ అన్నారు. రుణమాఫీకి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. ప్రజల సంక్షేమం కోరేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అన్నారు. బీజేపీ నేతలు ఓట్ల కోసం దేవుళ్లను రాజకీయ అంశాలుగా మార్చుకుంటున్నారని మండిపడ్డారు. దేవుడి సెంటిమెంట్ వల్ల నాలుగు ఓట్లు పడతాయని చూస్తున్నారన్నారు. కానీ భక్తుల నుంచి డబ్బులు వసూలు చేసి మరీ అయోధ్యలో రామాలయం నిర్మించారన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు వస్తాడని విమర్శించారు. మిగతా సమయాల్లో బయటకు రాడన్నారు. ఆయన ఎప్పుడూ ప్రజల సమస్యల గురించి పట్టించుకోరని విమర్శించారు. ఇప్పుడు కేసీఆర్ బయటకొచ్చి చెప్పే మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు.

## సునీత మహేందర్ రెడ్డి ప్రచారం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ గెలువుతోనే తెలంగాణ ప్రజలకు మరింత న్యాయం జరుగుతుందని మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి శనివారం ప్రచారాన్ని నిర్వహించారు. ఆసియాలోని అతిపెద్ద కాలనీగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళా సమస్యలను పరిష్కరించే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేసే ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిందని త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి కోరారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ... పీజేఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో ఈ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డిని భారీ ఆదికెంతో గెలిపించాలని కోరారు.



### సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ సంచలన అఫిడవిట్

న్యూఢిల్లీ: లిక్కర్ స్కామ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తనను అరెస్ట్ చేయడంపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో తాజాగా అఫిడవిట్ దాఖలు చేశారు. ఈడీని కేంద్ర ప్రభుత్వం ఎలా దుర్వినియోగం చేస్తుందనడానికి తనను అరెస్టు చేసిన సందర్భమే పెద్ద ఉదాహరణ అని అరోపించారు. ఎన్నికల వేళ రాజకీయ పార్టీలకు సమాన పోరాట స్థాయి కల్పించాలన్నారు. కానీ తనను అరెస్టు చేసి ఆమ్ఆద్మీపార్టీకి ఎన్నికల వేళ తీరని నష్టం చేశారని తెలిపారు. ఇదే సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఎన్నికల్లో అక్రమ పద్ధతిలో పైచేయి సాధించిందన్నారు. లిక్కర్ కేసులో తన పార్టీకి సౌత్గ్రూపు నుంచి ఎలాంటి ముడుపులు అందలేదని, ఇప్పటివరకు జరిగిన దర్యాప్తులో ఈడీ ఒక్క రూపాయి కూడా పట్టుకోలేకపోయిందని తెలిపారు. లిక్కర్ కేసులో తన అరెస్టు అక్రమమని కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో ఇటీవలే పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణలో ఈడీ దాఖలు చేసిన కౌంటర్కు కౌంటర్గా కేజ్రీవాల్ తాజాగా అఫిడవిట్ దాఖలు చేశారు. కాగా, లిక్కర్స్కామ్ కేసులో మార్చి21న అరెస్టయిన సీఎం కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు.

### కర్ణాటకకు కేంద్రం రూ.3,454 కోట్ల కరువు నిధి

- కరువు సహాయక పనుల కోసం నిధుల విడుదల
- కమిటీ కరువు ఉపశమనం (ఖరీఫ్ 2023) కింద ఆమోదం
- కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటన



న్యూఢిల్లీ: కరువు సహాయక పనుల కోసం కర్ణాటక కు రూ.3,454 కోట్ల నిధులను కేంద్రం విడుదల చేసింది. కేంద్ర హోం మంత్రి అమిత్షా సారథ్యంలోని అత్యున్నత స్థాయి కమిటీ కరువు ఉపశమనం (ఖరీఫ్ 2023) కింద నిధుల విడుదలకు ఆమోదం తెలిపినట్టు ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది.

వర్షాభావం కారణంగా పంటలను కోల్పోయిన రైతులకు రూ.5,661 కోట్ల పరిహారంతో సహా కరువు సహాయక పనుల కోసం రూ.18,174 కోట్లు విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. అయితే కేంద్ర నిధుల విడుదలలో తలెత్తిన జాప్యం కర్ణాటక, కేంద్ర మధ్య కొద్దికాలంగా మాటల యుద్ధానికి దారితీసింది. దక్షిణాది రాష్ట్రమైన కర్ణాటక పట్ల కేంద్రం సవతితల్లి వైఖరి అనుసరిస్తోందని కర్ణాటక ప్రభుత్వం కేంద్రాన్ని తప్పుపట్టింది. అయితే, సహాయక పనులు చేపట్టేందుకు ప్రకృతి వైపరీత్యాల నిధి కింద తగినన్ని నిధులు కర్ణాటక వద్ద ఉన్నాయని కేంద్రం చెబుతూ వచ్చింది.

తొమ్మిది నెలలుగా కేంద్రం సాగిస్తున్న జాప్యంపై కర్ణాటక ప్రభుత్వం ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కరువు సహాయక నిధుల విడుదలకు జోక్యం చేసుకోవాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది. దీంతో కర్ణాటకకు ఉపశమనం కలిగించేందుకు సాధ్యమైనంత త్వరలో ఒక సానుకూల నిర్ణయం తీసుకుంటామని సుప్రీకోర్టుకు కేంద్రం హామీ ఇచ్చింది.

# మల్లారెడ్డి మాటలే వేరులే

- మల్లారెడ్డి రాజకీయ అనుభవంతో అలా మాట్లాడారన్న కేటీఆర్
- ఈటలను మునగచెట్టు ఎక్కించి కిందపడేయాలనేది వ్యూహమని వ్యాఖ్య
- మల్లారెడ్డి మాటలోని అంతరార్థం తెలియక కొంతమంది ఆగమవుతున్నారన్న కేటీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మల్కాజ్గిరి లోక్ సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుస్తారన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఆయన తెలంగాణ భవన్లో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. మల్లారెడ్డి తన రాజకీయం అనుభవంతోనే ఈటలపై అలాంటి వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. ఈటల రాజేందర్ను మునగ చెట్టు ఎక్కించి కింద పడేయాలనేది మల్లారెడ్డి వ్యూహమన్నారు. ఈ విషయంలో మల్లారెడ్డి తన రాజకీయ అనుభవాన్ని చాటుకున్నారని కితాబునిచ్చారు. మల్కాజ్గిరిలో కచ్చితంగా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే అన్నారు. ఆ విషయం ఈటల రాజేందర్కు కూడా తెలుసునన్నారు. మల్లారెడ్డి అన్న మాట అంతరార్థం తెలియక కొంతమంది ఆగమవుతున్నారని ఎద్దేవా చేశారు. కొంతమంది నాయకులు స్వార్థం కోసం పార్టీని విడిచి వెళుతున్నారని విమర్శించారు.

కానీ వారితో కార్యకర్తలు వెళ్లరని తెలిపారు. బీఆర్ఎస్లోనే తనకు గౌరవం ఉండేదని పార్టీ మారిన తర్వాత ఈటల రాజేందర్ చెప్పిన మాటను అందరూ గుర్తుంచుకోవాలన్నారు. పార్టీ మారిన కేకే, రంజిత్ రెడ్డి పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసునన్నారు. కష్టకాలంలో పార్టీతో ఉన్నవాడే నాయకుడవుతాడన్నారు. పారిపోయిన వాళ్లు లీడర్లు ఎలా అవుతారు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి ద్రోహం చేసి వెళ్లిన నాయకులను ఓడించేందుకు ఎక్కువగా కష్టపడతామన్నారు. వారందరినీ కచ్చితంగా ఓడిస్తామని పార్లమెంట్ ఎన్నికల తర్వాత పార్టీని బలోపేతం చేస్తామన్నారు. పార్టీ శిక్షణ కార్యక్రమాలతో పాటు పార్టీ నిర్మాణంపైన దృష్టి సారిస్తామన్నారు.

# నేతన్నల ఆత్మహత్యలపై రాజకీయాలా ?

- ప్రభుత్వం విడుదల చేసిన నిధులు కార్మికులకు చేరాలి
- ప్రభుత్వం నేతన్నలకు నిరంతర పని కల్పించాలి
- బతుకమ్మ చీరల అవకతవకలపై జుడీషియల్ విచారణ జరిపించాలి
- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 45 రోజుల వ్యవధిలో ఐదుగురు నేతన్నలు బలవన్మరణాల పాలవ్వడం తీవ్ర విచారకరమని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఆవేదన వ్యక్తం చేసారు..గత నెల రోజులుగా సిరిసిల్లలో వరుసగా కొనసాగుతున్న నేతన్నల బలవన్మరణాలపై (ఐదుగురు చేనేత కార్మికులు )ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించకపోవడం తీవ్ర విచారకరమని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఆత్మహత్యలకు కారణమవుతున్న బకాయి నిధుల చెల్లింపులు, సరైన సమయంలో ఆర్డర్లు లేకపోవడం వలన నేత కార్మిక , వస్త్ర ఉత్పత్తి వ్యవస్థ తీవ్ర ఆందోళనలో ఉన్న విషయాన్ని ఈ సందర్బంగా ప్రభుత్వానికి గుర్తుచేశారు. నేతపరిశ్రమలో ఆర్థిక అవకతవకలను ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో జ్యూడిషల్ ఎంక్వైరీ చేయించాలని దాసు సురేశ్ ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వం ఇటీవలే 50 కోట్ల రూపాయలు బకాయిలను విడుదల చేసినా నిధులు కార్మిక కుటుంబాలకు చేరకుండా వ్యాపారులు,దళారుల మధ్యనే కేంద్రీకృతమై నేతన్న కష్టాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయనీ , పనిలేక ఆర్థిక ఇబ్బందులతో నేతన్నలు గతిలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.. సిరిసిల్ల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ఎక్స్పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.. ఆత్మహత్యలను నివారించడానికి సిరిసిల్ల నేతన్నల కుటుంబాలకు హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయాలని కోరారు.. చనిపోయిన 5 గురు నేతన్నల కుటుంబాలకు ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా, వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.. మిగులు బకాయిల చెల్లింపు సమీకృత ప్రొక్యూర్మెంట్ విధానం ద్వారా సంవత్సరం నిండా పని కల్పించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు..

గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన 400 మంది చేనేత కార్మికుల పక్షాన తాము అనేక పోరాటాలు నిర్వహించి నేతన్నల కుటుంబాలకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ఇప్పించిన విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తెరగాలన్నారు. కొనసాగుతున్న నేతన్నల ఆత్మహత్యలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలనీ, నివారణ మార్గాలను వెంటనే అన్వేషించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసురేష్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు నిత్యావసరాలను అందజేయడంతో బాటు సమస్య పరిష్కార దిశగా మంగళవారం సిరిసిల్లలో క్షేత్ర స్థాయి పర్యటనను నిర్వహించి ఆత్మహత్య బాధిత కుటుంబాలను పరామర్శించనున్నామని దాసు సురేశ్ తెలిపారు..

# అలాంటి పార్టీతో రేవంత్ రెడ్డి ఫైనల్ మ్యాచ్ ఆడుతారంట

- ఒకప్పుడు 400 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్‌కు ఇప్పుడు కనీసం 300 చోట్ల అభ్యర్థులు లేరని ఎద్దేవా
- కాంగ్రెస్ రీజినల్ పార్టీకి ఎక్కువ జాతీయ పార్టీకి తక్కువ అని సెటైర్
- ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో ఆ పార్టీకి డిపాజిట్లు వచ్చే పరిస్థితి లేదన్న బీజేపీఎల్పీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ రీజినల్ పార్టీకి ఎక్కువ... జాతీయ పార్టీకి తక్కువ... అలాంటి పార్టీని పట్టుకొని బీజేపీతో ఫైనల్ మ్యాచ్ ఆడుతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాబోదని జోస్యం చెప్పారు. ఒకప్పుడు 400 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ ఇప్పుడు కనీసం 300 సీట్లలో అభ్యర్థులే లేరన్నారు. ఆంధ్రప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో ఆ పార్టీకి డిపాజిట్లు వచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. కాంగ్రెస్ గెలిచే నలభై యాభై సీట్ల కోసం రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. కెప్టెన్ లేకుండా రేవంత్ రెడ్డి ఫైనల్ మ్యాచ్ ఎలా ఆడుతారు? అని ప్రశ్నించారు. ఇండియా కూటమి 50 సీట్లు గెలిస్తే ప్రతిపక్ష హోదా ఎవరికో చెప్పగలరా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ రెండుసార్లు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయిందని విమర్శించారు. పెద్దవాళ్ల మీద రాళ్లేస్తే పెద్దవాడిని అవుతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుకోవద్దని హితవు పలికారు. ఆకాశం మీద ఉమ్మేస్తే మీద పడుతుందని గుర్తించాలన్నారు.

## బీసీలను మోసం చేసింది కాంగ్రెస్

- ఓడిపోతే కుర్చీకి ఎసరు వస్తుంది
- రేవంత్ రెడ్డి ఆందోళన చెందుతున్నారు
- లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయమన్న కిషన్ రెడ్డి
- పార్లమెంట్ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి పీఠం కదులుతుందని జోస్యం
- తెలంగాణలో బీసీ రిజర్వేషన్లకు ఎసరు పెట్టిందే కాంగ్రెస్ అని ఆగ్రహం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: లోక్ సభ ఎన్నికల్లో ఓడిపోతే తన కుర్చీకి ఎసరు వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన చెందుతున్నారని, అందుకే అబద్దాలు మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి తన స్థాయి దిగజారి మాట్లాడుతున్నారన్నారు. బీజేపీ ఎదుగుదలను చూసి ఆయన కాళ్ల కింద కుర్చీ కదులుతోందని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయమని బీజేపీ తెలంగాణలో డబుల్ డిజిట్ సాధించబోతుందని జోస్యం చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి పీఠం కదలడం ఖాయమన్నారు..ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక ముఖ్యమంత్రి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను తాము ఎట్టి పరిస్థితుల్లో రద్దు చేయమన్నారు. బీసీని ప్రధానిగా చేసిందే బీజేపీ అన్నారు. బీజేపీ నేతలు అనని మాటలను మార్ఫింగ్ చేసి కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ఈ అంశంపై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ ఎసరు పెట్టిందన్నారు. ఇన్నేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ బీసీని ఎప్పుడైనా ప్రధానిగా చేసిందా? అని ప్రశ్నించారు

## సిద్దిపేటలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా ఆఫీస్లో జెండా మాజీ మంత్రి ఎమ్మెల్యే టి హరీష్ రావు పాల్గొని టిఆర్ఎస్.సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి హరీష్ రావు జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. 2001 ఏప్రిల్ మాసం హైదరాబాద్ జల దృశ్యంలో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం నేడు దేశానికే ఆదర్శం అయిందని హరీష్ రావు అన్నారు. నాడు కొనాయిపల్లి వెంకటేశ్వర ఆలయంలో పూజలు చేసి పదవులకు రాజీనామా చేసి ఉద్యమం ప్రారంభించామని గుర్తు చేశారు. కేసీఆర్ లేకుంటే.. తెలంగాణ లేదని.. తెలం గాణ లేకుంటే.. సిద్దిపేట జిల్లానే ఉండేది కాదన్నారు. గత పదేళ్లలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్దే అని హరీష్ రావు అన్నారు. కేసీఆర్ అభివృద్ధిలో ఆదర్శంగా ఉంటే రేవంత్ రెడ్డి తిట్లలో ఆదర్శంగా ఉన్నారని విమర్శించారు.

## ఖమ్మంలో నామాదే గెలుపు వద్దిరాజు రవిచంద్ర

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత, పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావులతో కలిసి పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్ లో శనివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గులాబీ జెండాను ఎగురవేసి తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



# హరీశ్ రావు బీఆర్ఎస్‌లో ఏక్‌నాథ్ షిండే కావడం ఖాయం

## మంత్రి సీతక్క

బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడితే దిగిపో... రాజీనామా అని మాట్లాడుతున్నారని... బీఆర్ఎస్ పార్టీలో ఆయన మరో ఏక్ నాథ్ షిండే కావడం ఖాయమని మంత్రి సీతక్క విమర్శించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... హరీశ్ రావుకు పదవీ కాంక్ష అంటే ఏమిటో తెలిసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి లక్ష కోట్ల రూపాయలను నీళ్లలో పోసింది సరిపోలేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అంటేనే గ్యారెంటీ... గ్యారెంటీ అంటేనే కాంగ్రెస్ అన్నారు. రుణమాఫీకి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. ప్రజల సంక్షేమం కోరేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అన్నారు. బీజేపీ నేతలు ఓట్ల కోసం దేవుళ్లను రాజకీయ అంశాలుగా మార్చుకుంటున్నారని మండిపడ్డారు. దేవుడి సెంటిమెంట్ వల్ల నాలుగు ఓట్లు పడతాయని చూస్తున్నారన్నారు. కానీ భక్తుల నుంచి డబ్బులు వసూలు చేసి మరీ అయోధ్యలో రామాలయం నిర్మించారన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు వస్తాడని విమర్శించారు. మిగతా సమయాల్లో బయటకు రాడన్నారు. ఆయన ఎప్పుడూ ప్రజల సమస్యల గురించి పట్టించుకోరని విమర్శించారు. ఇప్పుడు కేసీఆర్ బయటకొచ్చి చెప్పే మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



## తెలంగాణ ఉద్యమం దేశానికే ఆదర్శమన్న కేటీఆర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ 24వ వార్షికోత్సవాన్ని పార్టీ శ్రేణులు తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నాయి. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో సాదాసీదాగా వేడుకలు నిర్వహించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతలు, కార్యకర్తలకు ఇప్పటికే ఆదేశించారు.శనివారం ఉదయం 9 గంటలకు తెలంగాణ భవన్ లో కేటీఆర్.. బీఆర్ఎస్ జెండా ఎగరవేసి.. నేతలు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత, రథసారథి కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరింది. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేశాం. కుట్రలు ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని కాంగ్రెస్ చూసింది. రాష్ట్రం సిద్ధించాక కేసిఆర్ నాయకత్వంలోనే అభికృద్ధి సాధ్యమైంది. 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించింది. ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ నిలిచిపోయింది. రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా పార్టీ విస్తరించింది. కానీ దురదృష్టవశాత్తూ 2023 ఎన్నికల్లో ఓటమి పాలయ్యాం. ఇప్పటికీ కేసిఆర్ మీద నమ్మకం ఉంది. కేసీఆరే మళ్లీ సీఎం కావాలని కోరుకుంటోంది. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా మళ్లీ బంపర్ మెజారిటీతో అధికారంలోకి వస్తాం. ఉద్యమంలో కూడా మమ్మల్ని కించపరిచారు. మేమేనాడు కుంగిపోలేదు. ఇప్పుడూ అదే ధైర్యంతో ఉంటాం. బీఆర్ఎస్ జెండా మోసి కార్యకర్తలకు పాధాభివందనం. అమరవీరుల త్యాగం మరువలేనిది. వారి ఆకాంక్షల సాధనే ధ్యేయంగా బీఆర్ఎస్ ముందుకెళ్తుంది అని కేటీరామారావు స్పష్టం చేశారు.

# 22 మంది ఎమ్మెల్యేలకు హరీశ్ రావే నాయకత్వం వహిస్తున్నారా?

## రేవంత్ రెడ్డికి బీజేపీ ఎమ్మెల్యే ప్రశ్న



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ నుంచి 22 మంది ఎమ్మెల్యేలు మా వైపు వస్తున్నారని కాంగ్రెస్ నేతలు గతంలో చెప్పారని... అలా వచ్చే వారికి నాయకత్వం వహిస్తోంది హరీశ్ రావేనా? బీఆర్ఎస్ నుంచి వచ్చే షిండే సిద్దిపేట ఎమ్మెల్యేనేనా? అని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, హరీశ్ రావు మధ్య చీకటి ఒప్పందం జరిగిందని... అందుకే వారు రాజీనామా పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. హామీల నుంచి తప్పించుకోవడానికి కొత్త కొత్త అంశాలను తెరపైకి తీసుకు వస్తున్నాడని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికలు రెఫరెండం అని రేవంత్ రెడ్డి చెబుతున్నారని... కానీ మరి 14 సీట్లలో కాంగ్రెస్ గెలిపిస్తే మేం రాజీనామా చేస్తాం.. గెలవకుంటే మీరు సిద్ధమా? అని సవాల్ విసిరితే వారు స్పందించడం లేదన్నారు. మీరు ఇచ్చిన హామీలపై ఎన్ని మాటల మార్చారో గుర్తుంచుకోవాలన్నారు. ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తే తాను రాజీనామాకు సిద్ధమన్నారు. మొదట డిసెంబర్ 9, ఆ తర్వాత 100 రోజులు, ఇప్పుడు అగస్ట్ 15 అంటున్నారని మండిపడ్డారు. కేవలం డేట్లు మారుస్తూ... మాటలు మారుస్తూ ముందుకు సాగుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చినట్లు నిరూపిస్తే నేను రాజీనామాకు సిద్ధమని తాను మొదట సవాల్ చేస్తే... రేవంత్ రెడ్డి తెలివిగా హరీశ్ రావును తెరపైకి తెచ్చారని ఆరోపించారు. రాజీనామాలపై రేవంత్, హరీశ్ రావులు డ్రామాలు ఆడుతున్నారన్నారు. అయినా రేవంత్ రెడ్డి పదేపదే రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారని... కానీ 420 హామీలు ఇచ్చారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. రుణమాఫీ గురించే మాట్లాడుతున్నారంటే మిగతా 419 హామీలు నెరవేర్చరా? అని ప్రశ్నించారు. రూ.4వేల పెన్షన్, మహిళలకు రూ.2500 తదితర హామీలపై ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలన్నారు. పంద్రాగస్ట్ నాటికి ఇచ్చిన అన్ని హామీలను నెరవేరిస్తే నేను రాజీనామాకు సిద్ధమని... అవసరమైతే నా లేఖను గాంధీ భవన్ పంపిస్తాను... మీరే రాసుకోండని సవాల్ చేశారు. మీకు నచ్చిన ఫార్మాట్లో మీరు రాసుకోండి... నేను సంతకం చేస్తానన్నారు. అందుకు మీరు సిద్ధమేనా? చెప్పాలన్నారు. రేవంత్, హరీశ్ రావు మధ్య ఉన్న చీకటి ఒప్పందం ప్రజలు తెలుసుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డి ఏమైనా అంటే రిజర్వేషన్ల గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేసే సమస్యే ఉండదన్నారు. రాజ్యాంగాన్ని అత్యధికసార్లు సవరణలు చేసింది... రాజ్యాంగాన్ని తుంగలో తొక్కింది కాంగ్రెస్ పార్టీయేనని విమర్శించారు. మైనార్టీల కోసం కాంగ్రెస్ చేసిన రిజర్వేషన్ల వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గం నష్టపోయిందన్నారు. కాంగ్రెస్ అజెండా ఎప్పుడూ మైనార్టీలను మోసే అజెండా అన్నారు.'రుణమాఫీ చేయకుంటే ఇక మేం అధికారంలోకి వచ్చి లాభమేమిటి?' అంటూ రేవంత్ రెడ్డి బాలకృష్ణ డైలాగ్‌లు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి టీడీపీ నుంచి వచ్చారని తమకు తెలుసునని... కానీ ఆయన బాలకృష్ణను ఇంతగా ఫాలో అవుతాడని తెలియదని వ్యాఖ్యానించారు.

# కిషన్‌రెడ్డి స్క్రిప్ట్ లీడర్

- ఆయనకు హిందూ సాంప్రదాయం గురించి తెలియదు
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్క్రిప్ట్ లీడర్ అని.. ఆయనకు హిందూ సాంప్రదాయం గురించి ఏమాత్రం తెలియదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్రాల అధ్యక్షులు అందరూ దమ్మిలేనని విమర్శించారు. ఎల్కే అద్వానీ భిక్షతోనే నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని చెప్పారు. శనివారం గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... సోనియాగాంధీ, రాహుల్ గాంధీ కుటుంబం దేశ ప్రజల కుటుంబమని తెలిపారు. ఉపాధి హామీ పథకం అంటే గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అక్షయ పాత్ర లాంటిదని చెప్పుకొచ్చారు. గ్రామీణ అభివృాఎద్ధి కోసం యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారని గుర్తుచేశారు.మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డమైన కండిషన్లు పెట్టి ఈ పథకాన్ని రద్దు చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ నిరుపేదలకు శాపంగా మారారని మండిపడ్డారు. దివంగత ప్రధానమంత్రి పీవీ నర్సింహారావుని ప్రధానిని చేసింది సోనియాగాంధీనే అని తెలిపారు.సోనియాగాంధీ 22 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఉన్నారని వివరించారు. ప్రధాని కావాలనుకుంటే రెండు సార్లు అయ్యేవారని ఉద్ఘాటించారు. సోనియాగాంధ ని విమర్శించే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదన్నారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్ ఓడిపోయామన్న ఫ్రస్టేషన్‌లో ఉన్నారన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలను పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరూ పట్టిచుకోరన్నారు. కాంగ్రెస్ లో స్వేచ్ఛ ఉందన్నారు. బీఆర్ఎస్ బీజేపీలోని నేతలకు స్వేచ్ఛ లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌కు మరో షాక్

## కాంగ్రెస్‌లో చేరిన కోనేరు చిన్ని

తెలంగాణ బ్యూరోప్రతినిదిః లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ భారీ ఓటమిని చవిచూసిన విషయం తెలిసిందే. ఆ పార్టీ ఎన్నికల్లో ఓడిపోవడంతో కీలక నేతలంతా వరుసగా రాజీనామాలు చేస్తున్నారు. ఆ పార్టీ కీలక నేతలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారు. ఇదే కోవలో కొత్తగూడెం బీఆర్ఎస్ సీనియర్ నేత కోనేరు చిన్ని కూడా శనివారం నాడు గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. కోనేరు చిన్నితో పాటు ఆయన బ్రదర్ కోనేరు పూర్ణ చందర్‌రావు కూడా గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కోనేరు బ్రదర్స్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేతలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి రేవంత్ సాదరంగా ఆహ్వానించారు. మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు వారసుడిగా కోనేరు చిన్ని రాజకీయాల్లోకి వచ్చి ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. తెలుగుదేశం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా.. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కోనేరు చిన్ని పనిచేసిన విషయం తెలిసిందే.

# పదేళ్ల తెలంగాణలో సాధించింది ఏమిటి?

## అనే అంశంపై సదస్సు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఏర్పడిన పదేళ్లపాటు కొనసాగిన ప్రభుత్వంలో సాధించింది ఏమిటని అంశాలపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సీనియర్ జర్నలిస్టు సిల్వేరి శ్రీశైలం తెలిపారు. ఆదివారం సమయం– ఉ 9:30 గంటలకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గత ప్రభుత్వానికి ప్రజల్లో ఇంతటి తిరస్కార భావం పెంపొందడానికి కారణం ఏంటి?. స్వరాష్ట్ర స్వప్నం సాకారమైందనుకున్న ప్రజల ఆకాంక్షలు ఎందుకు నెరవేరలేదు?. ఒక పార్టీకి పదేళ్లు అధికారం అప్పగించిన తర్వాత కూడా విభజననాటి సమస్యలే ఎందుకు సవాళ్లు విసురుతున్నాయి?..సంపన్న రాష్ట్రం అప్పుల కుప్పగా ఎందుకు మిగిలింది?. నీటివనరుల పేరుతో సాగించిన దందా ఎవరికి ప్రయోజనకరంగా మారింది?.. ఇలా పదేళ్లలో సర్కారు ప్రతి వైఫల్యాన్ని కళ్లకు కట్టేలా సంబంధిత రంగాల నిపుణులతో రాజ్ న్యూస్ రాబంధుల రెక్కల చప్పుడు (ఒక్క ఓటమి –వందతప్పులు) పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రెండున్నర నెలలుగా ప్రసారం చేస్తోంది. పాలనా వైఫల్యాలకు బాధ్యులు ఎవరు? తెలంగాణ ప్రజల ఆకాంక్షలు తీరడానికి సత్వరం చేపట్టాల్సిన కార్యాచరణ ఎలా ఉండాలి?.. వ్యవస్థల విధ్వంసం తర్వాత వాటి పునరుద్ధరణకు చేపట్టాల్సిన క్రతువు ఏంటి?... అనే విషయాలపై చర్చ ఉంటుందని తెలిపారు. పదేళ్ల తెలంగాణలో జరిగిన ప్రతి విషయాన్ని చర్చించేందుకు తెలంగాణ సమాజంలోని మేధోవర్గంతో ప్రత్యేక చర్చా కార్యక్రమం చేపట్టేందుకు నిర్ణయించాం. ఇందులో మీరూ భాగస్వాములై మీ అమూల్యమైన అభిప్రాయం తెలియజేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# వంశీచంద్ రెడ్డిని గెలిపించండి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్యార్థి సంఘం నాయకునిగా రాజకీయ అరంగేట్రం చేసిన మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీషన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. శనివారం ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సన్నాహక సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బలమురి వెంకట్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశీ చంద్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని కోరారు వంశీ అన్న కూడా మనలాగే ఎన్ ఎస్ యు ఐ నుండి వచ్చిన నాయకుడైన అని అన్నారు. వంశీ అన్న గెలువు మన కోసమే ఎమ్మెల్యే ఎన్నికలో ఎలా పని చేశారో ఈ 14 రోజులు కూడా అలాగే పని చేయాలని కోరుతున్నాను.కష్టపడి పని చేయండి ఖచ్చితంగా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ , తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ లు, సెక్రటరీ లు, నియోజకవర్గ ఇంచార్జి లు,పార్లమెంట్ ఇన్ ఛార్జ్ లు ఇతర జిల్లా ,పార్లమెంట్ ముఖ్యనాయకులు, పార్లమెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు హాజరైయ్యారు.

# మోడీతోనే దేశ గౌరవం పెరిగింది



- ప్రపంచంలో పెద్దన్న పాత్ర పోషించబోతున్నారు
- బిజెపితోనే అన్ని వర్గాలకు న్యాయం
- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం కీలకం
- రాష్ట్రాన్ని అప్పులమయంగా చేసింది కేసీఆర్
- కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది
- ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ఐటి ఎంప్లాయిస్ సమావేశంలో ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మోడీ తోనే ప్రపంచంలో భారత దేశాన్ని గౌరవం పెరిగిందని మల్కాజ్గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం కూకట్ పల్లి నియోజకవర్గంలో వివేకానంద పబ్లిక్ స్కూల్లో జరిగిన ఐటీ ప్రొఫెషనల్ ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈటల నవనీత్, వడ్డేపల్లి రాజేశ్వరరావు, సంతోష్ సహా పెద్దఎత్తున ఐటి ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ నేడు భారతీయులు గర్వంగా ప్రపంచ దేశాలలో తలెత్తుకొని జీవిస్తున్నారు. మీరు సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు, ప్రధాని మోదీ గురించి సరైన ప్రచారాన్ని చేయవలసిందిగా కోరుకుంటున్నాను.ఎన్ని అబద్దాలు ఆడైనా అధికారంలోకి రావాలనే ఆశ తప్పించి, అమలు చేయగలిగే హామీలు కావన్నారు. టాయిలెట్లు కట్టించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడిన గొప్ప వ్యక్తి నరేంద్రమోదీ. 50 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడూ ఈ మహిళల బాధను అర్థం చేసుకోలేదు. గతంలో కేసీఆర్ కూడా రాష్ట్రఆదాయాన్ని లెక్క చేయకుండా లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రైతులకు ఎక్కడా అప్పు వుట్టలేదు. వారి రుణాలు మాఫీ కాకపోవడం, బ్యాంకులకు డబ్బు కట్టకపోవడంతో వారు అష్టకష్టాలు పడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నవారు పాలక పక్షంపై కొట్లాడడం రాజకీయాలలో సహజమే. కానీ నేను అధికారంలో ఉండి కూడా కొట్లాడిన విషయం మీతో పంచుకుంటున్నాను. నేను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు మున్సిపల్ కార్మికులు సమ్మె చేశారు. మంత్రిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు పోయి వారి సమస్యను పరిష్కరించమని కోరాను. డ్రైనేజ్ సంపుల్లో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న వారిని ఆ తెలియజేశాను. అణచివేతకు గురయ్యే వారికి, ఆకలితో అలమటించేవాడికి, పేదలకు, లేనివాళ్లకు సంఘం ఉండాల్సిందే అని నేను పేపర్లలో కూడా స్టేట్మెంట్ ఇచ్చాను. ఆశా వర్కర్లకు, గ్రామ కార్యదర్శులకు, ఆర్టీసీ సంఘాలకు నేను సంఘీభావం తెలియజేశాను. అధికారంలో ఉన్నా, లేకున్నా వారి కోసం కొట్లాడే వాడిని. పదవుల కోసం పెదవులు మూసుకుని కూర్చునే పద్ధతి నాది కాదు

జీఎస్టీ పే సంఖ్యను పెంచండి, ఎక్కువ మంది కట్టడం వల్ల ట్యాక్స్ ఎక్కువ వస్తుంది కానీ, తక్కువ మంది ఎక్కువ ట్యాక్స్ కట్టడం వలన లాభం లేదని నాడే నేను వాదించా.దేశ సంపద, దేశంలోనే ఉండే విధానం అమలులోకి వచ్చింది. గత ప్రభుత్వాల కాలంలో నల్లధనం విదేశాలకు తరలి పోయేది.

నేడు ప్రతీ ఒక్కరూ సోషల్ మీడియా ద్వారా ప్రపంచంలో ఏం జరుగుతోందో తెలుసుకోగలుగుతున్నారు.

సంపాదించిన మొత్తంలో ఐటీ వారికి ఇన్కమ్టాక్స్ తగ్గించే విధానం ఉందా అని అడుగుతున్నారు. వీరి డిమాండ్కు నేను సానుకూలంగా స్పందిస్తానని మాట ఇస్తున్నాను. దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మళ్లీ డిమాండులు వస్తున్నాయి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల విషయంలో సామాన్య ప్రజలకు చక్కటి అవగాహన ఉంది. మోడీ గ్రామీణ ప్రాంతాలలో కూడా మౌలిక వసతులు ఎంతగానో అభివృాఎద్ధి చేశారు. స్వచ్ఛ భారత్ ద్వారా 12 కోట్ల ఇళ్లలో టాయిలెట్స్ కట్టించారు.

నరేంద్ర మోడీ గత పదేళ్ల కాలంలో 3 మాత్రమే ఉన్న ఎయిమ్స్ ఆసుపత్రులు నేడు దేశంలో 19కి పెరిగాయి. రోడ్లు, రైల్వేలు, ఎయిర్ పోర్టులు, ఎంతగానో అభివృాఎద్ధి చెందుతున్నాయి

ప్రధాని మోదీ ఎన్నడూ ఇలాంటి అబద్ధపు హామీలను ఇవ్వరు. గొప్ప రాజ్యంగా పేరు పొందిన రష్యా కూడా ఉక్రెయిన్తో యుద్ధం విషయంలో ప్రధాని మోదీ సలహా, సంప్రదింపులు, రాయబారాన్ని కోరుకుంటోంది. ఒకప్పుడు అగ్రరాజ్యాల లిస్టులో కేవలం అమెరికా, రష్యా, బ్రిటన్ లాంటి అగ్రరాజ్యాలే ఉండేవి. కానీ నేడు బ్రిటన్ను కూడా అధిగమించి గొప్ప ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది భారత్ అని అన్నారు. పార్లమెంట్ పరిధిలోని ఎలాంటి సమస్యలైనా నేరుగా ప్రధానిమోదీ వద్దకు పోయి చర్చించగలిగే సత్తా ఉన్న వ్యక్తిని నేను. తెలంగాణ రాష్ట్రంలో దురదృాఎష్టవశాత్తూ ఎలక్షన్ ఓరియంటెడ్ ప్రమాణాలు చేస్తున్నారు. మన జీతానికి తగినట్లే ఖర్చులు ఉన్నట్లే, రాష్ట్ర బడ్జెట్ను దృాఎష్టిలో పెట్టుకుని ప్రజలకు హామీలు ఇవ్వాలి. కానీ వారు ఆదాయానికి మించిన అబద్ధపు హామీలు ఇస్తున్నారు.

ఈ మధ్య జరిగిన జీ–20 సమావేశాలలో భారత్కు లభించిన గౌరవం మీకు తెలిసిందేనన్నారు. భారతదేశంలో మరెక్కడా లేని సేవింగ్స్ విధానం ఉంది. కరోనా సమయంలో అదే మనలని కాపాడింది. పొదుపును పాటిస్తూ, ఇంత గడ్డు కాలంలో కూడా 11 వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత దేశం నేడు ఐదవ స్థానానికి వచ్చింది. మరోసారి ప్రధాని మోదీని గెలిపిస్తే 3 వస్థానానికి చేరుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.అందుకే మీలాంటి వారంతా మళ్ళీ మోడీగారిని ప్రధానిని చేసేందుకు నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరుకుంటున్నానన్నారు.

# పనిచేయాలనే పట్టుదలతో వచ్చా!

- పేదరికం లేని మంగళగిరి నా లక్ష్యం
- హక్కులపై అడిగితే దళితులను చంపేస్తున్న జగన్!
- మంగళగిరిలో స్వర్ణకార భవన్ ఏర్పాటు చేస్తాం
- మంగళగిరి రచ్చబండ సభల్లో యువనేత లోకేష్



మంగళగిరి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : 2019 ఎన్నికల్లో ఓడిపోయినవుడు ఒక రోజు బాధ పడ్డా, 2వరోజునుంచి ప్రజలకి సేవ చెయ్యడం ప్రారంభించాను, మంగళగిరి ప్రజల మనసు గెలవాలని నిర్ణయించుకున్నా, దేశంలో ఎక్కడా లేనివిధంగా సొంత నిధులతో 29 సంక్షేమ, అభివృాఎద్ధి కార్యక్రమాలను అమలుచేస్తున్నానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి, మంగళగిరి షరాఫ్ బజార్, ఇందిరానగర్ లలో నిర్వహించిన రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. పెదవడ్లపూడి ప్రజలు యువనేతపై పూలవర్షం కురిపిస్తూ బ్యాండుమేళాలతో గ్రామంలోకి ఘనంగా స్వాగతించారు. తొలుత గ్రామంలోని వునీత మిఖాయేలు వారి వుణ్యక్షేత్రమైన చర్చిని లోకేష్ సందర్శించగా, పాస్టర్ నల్లపాటి శౌరి ప్రార్థనచేసి ఆశీర్వదించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వూలమాలవేశారు. అనంతరం జరిగిన రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... 25సంవత్సరాలుగా మంగళగిరిలో రెండు కుటుంబాలకు అవకాశమిచ్చారు, వారు నేను చేసిన సంక్షేమంలో పదోవంతైనా చేశారా? గుండెలపై చేయివేసుకొని ఆలోచించాలి. పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే ఏనాడైనా గ్రామంలోకి వచ్చి సమస్యలు తెలుసుకున్నారా? పనిచేయాలనే తపన, పట్టుదల నాలో ఉంది. పేదరికం లేని మంగళగిరి నా లక్ష్యం, ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక చెప్పిన పనులన్నీ చేసి ఇక్కడి ప్రజలతో శభాష్ అన్పించుకుంటా. కోవిడ్ తర్వాత పాదయాత్ర చేసి ఈ ప్రాంతంలో సమస్యలు తెలుసుకున్నా. అధికారంలోకి వచ్చాక ఇక్కడ దీర్ఘకాలంగా నివసిస్తున్న పేదల భూములకు శాశ్వత భూహక్కు కల్పించే బాధ్యత నాది. మురుగునీటి సమస్య అధికంగా ఉంది. భూగర్భ డ్రైనేజి ఏర్పాటుచేసి దోమలబెడద నివారిస్తా. పొలాలకు వెళ్లే డొంకరోడ్లు వేయాల్సి ఉంది. దళితులకు కమ్యూనిటీ హాలు నిర్మిస్తాం. భూమి కొనుగోలుచేసి శ్మశానానికి స్థలం కేటాయిస్తాం. పనిచేయడానికే మంగళగిరి వచ్చా. నియోజకవర్గ రూపురేఖలు మార్చే బాధ్యత నాది. మీరు నా చుట్టూ తిరగడం కాదు, నేనే మీ చుట్టూ తిరిగి సమస్యలు పరిష్కరిస్తానన్నారు.

దళితులంటే జగన్ కు చిన్నచూపు

ముఖ్యమంత్రి జగన్ కు దళితులంటే చిన్నచూపు. గత అయిదేళ్లుగా హక్కుల గురించి పోరాడిన దళితులను చంపేస్తున్నారు. గత టిడిపి ప్రభుత్వం దళితుల కోసం 27 సంక్షేమ పథకాలు అమలుచేస్తే జగన్ వచ్చాక వాటన్నింటినీ రద్దుచేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వైసిపి పాలనలో దళితులపై దాడులు పెరిగాయి. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను ఎమ్మెల్యే అనంతబాబు కిరాతకంగా హత్యచేసి డోర్ డెలివరీ చేశాడు. అటువంటి వ్యక్తిని జగన్ పక్కన కూర్చొబెట్టుకోవడం దేనికి సంకేతం? ముస్లింలను కూడా జగన్ ప్రభుత్వం వేధింపులకు గురిచేసింది. గతంలో తాము రంజాన్ తోఫా, మసీదులకు రంగులు వేసేందుకు నిధులు, ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనాలు అందిస్తే... జగన్ వాటన్నింటినీ రద్దుచేశారు. ఇస్లాంలో హత్యలు, ఆత్మహత్యలు మహాపాపం. జగన్ సర్కారు వేధింపులు తాళలేక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. పలమనేరులో మిస్బా ఆత్మహత్య చేసుకుంది. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం పోరాడిన ఇబ్రహీంను నర్సరావుపేటలో దారుణంగా నరికిచంపారు. సిఎఎపై టిడిపిపై దుష్ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు పార్లమెంటులో ఆ బిల్లుకు అనుకూలంగా గంపగుత్తగా ఓట్లేశారు. వైసిపి తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు, మైనారిటీలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామన్నారు.

యువనేత దృాఎష్టికి పెదవడ్లపూడి సమస్యలు

పెదవడ్లపూడి ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత లోకేష్ దృాఎష్టికి తెచ్చారు. గ్రామంలో నంబూరు కాల్వకట్ట వద్ద దీర్ఘకాలంగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నాం, పాములు, ఇతర విషపురుగుల మధ్య భయంతో జీవిస్తున్నాం. పక్కాఇళ్లు నిర్మించాలి. కొత్తపాలెంలో మసీదు నిర్మాణం చేపట్టాలి. 20ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం. పడిపోయిన ఇళ్లస్థానంలో కొత్తవి ఇళ్లు కట్టించి ఇవ్వాలి. 5,6వార్డుల్లో మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నాం. వాటర్ ట్యాంకు ఉన్నా ఎటువంటి ప్రయోజనం లేదు. నీళ్లు కొనుక్కొని తాగాల్సి వస్తోంది. కృాఎష్ణాజలాలను వడ్లమూడికి అందించండి. క్రైస్తవులకు ఫంక్షన్ హాలులేదు. ఏదైనా శుభకార్యం చేసుకోవాలంటే 60వేల నుంచి లక్షరూపాయలు వెచ్చించి ప్రైవేటు ఫంక్షన్ హాళ్లలో చేసుకోవాల్సి వస్తోంది. 4వవార్డులో విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుచేయాలని కోరారు. యువనేత నారా లోకేష్ స్పందిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్లులేని 20వేలమంది పేదలకు ఇళ్లునిర్మించి తాళాలు అందజేసే బాధ్యత నాది. కృాఎష్ణానది నుంచి పైప్ లైన్ వేసి ఇంటింటికీ తాగునీటి కుళాయిల ద్వారా నీరందిస్తాం. క్రైస్తవులకు ఫంక్షన్ హాలు నిర్మిస్తాం. వందరోజుల్లో 4వవార్డులో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుచేస్తామన్నారు



స్వర్ణకార భవన్, కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం

స్వర్ణకారులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్, మంగళగిరిలో స్వర్ణకార భవన్ ఏర్పాటుచేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. షరాఫ్ బజార్ లో జరిగిన రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్వర్ణకారులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం. మంగళగిరిలో స్వర్ణకారులను పోలీసులు వేధిస్తున్నారు. నాకు ఓట్లు వేశారనే నెపంతో షాపులపై దాడులు చేయించారు. ఎక్కడో దొంగతనం జరిగితే ఇక్కడి వారిపై నెపం మోపారు. జిఎస్టీ అధికారులతో దాడులు చేయించారు. నీతి,నిజాయితీతో వ్యాపారం చేసే స్వర్ణకారులపై ప్రభుత్వం వేధింపులకు పాల్పడటం దారుణం. టిడిపి అధికారంలోకి వచ్చాక ఇటువంటి వేధింపులకు అడ్డుకట్ట వేస్తాం. స్వర్ణకారులకు గుర్తింపు కార్డులిస్తాం. మంగళగిరిలో గోల్డ్ సెజ్ ఏర్పాటుచేసి ల్యాబ్ డైమండ్, ఆధునిక ఆభరణాల తయారీపై శిక్షణ ఇస్తాం. దక్షిణభారతదేశంలో మంగళగిరిని గోల్డ్ హబ్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. షరాఫ్ బజార్ రచ్చబండ సభలో యువనేత లోకేష్ ఎదుట స్థానికులు సమస్యలను విన్నవించారు. షరాఫ్ బజార్ ప్రాంతంలో ఇరుకురోడ్లు, డ్రైనేజి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. ఇళ్లులేక అద్దెఇళ్లలో ఉంటూ ఇబ్బంది పడుతున్నాం. చేనేత సహకార సంఘాల్లో పనిచేసే కార్మికులు మరణిస్తే ఆప్కో 15వేలు సాయం బయటి చేనేతలకు కూడా ఇవ్వాలి. చేనేతల ఆత్మహత్యలను నివారించాలి. స్వర్ణకారులు దొంగబంగారం కొన్నారంటూ పోలీసుల వేధింపులు ఎక్కువయ్యాయి. స్వర్ణకారులకు ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించాలి. స్వర్ణకార భవన్ ఏర్పాటుచేయాలి. నారా లోకేష్ స్పందిస్తూ... ఇళ్లులేని వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. రాజకీయ వునరావాస కేంద్రంగా మారిన ఆప్కోను ప్రక్షాళన చేస్తాం. స్వర్ణకారులపై వేధింపులు అరికడతామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్‌తోనే వడ్డెర్ల అభివృద్ధి

- తెలంగాణలో హస్తం పార్టీకి వడ్డెర సామాజిక వర్గం మద్ధతు
- చేవెళ్లలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలపిస్తాం
- జాతీయ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేశ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం వడ్డెర సామాజిక వర్గం కృషి చేస్తుందని జాతీయ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేశ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివగంత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెర సామాజిక వర్గం అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. మైనింగ్‌లో 20% కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. అలాగే వడ్డెర ఫెడరేషన్‌కు నిధులు కేటాయించి, ఆర్థికంగా బలోపేతం చేశారని తెలిపారు.స్థానిక సంస్థల కోటాలో రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. ఇక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తమ సామాజిక వర్గం మరింత అభివృద్ధి చెందుతుందని భావించామని, కానీ అందుకు భిన్నంగా మాజీ సీఎం కేసీఆర్ మైనింగ్‌లో వాటా ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. ఇక తెలంగాణలోని 12 కుల ఫెడరేషన్లను పట్టించుకోలేదని, బడ్జెట్‌లో నిధులు కేటాయించినా..వాటిని ఫెడరేషన్లకు విడుదల చేయకుండా ..ఆ నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వడ్డెర సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందన్నారు. అందుకోసమే గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్ధతు తెలిపామని, అణగారిన వర్గాల అండతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందన్నారు. 6 గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ..ప్రజల మన్ననలను పొందుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి నాలుగు నెలలు గడవక ముందే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం చిమ్ముతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 12 స్థానాలకు పైగా ఎంపీ సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని వేముల వెంకటేశ్ ధీమా వ్యక్తం చేశారు.




## టీ20 వరల్డ్ కప్‌కు భారత జట్టు ఇదే- ఎంఎస్‌కె ప్రసాద్

ఐపీఎల్-2024 సీజన్ ముగిసిన అనంతరం మహా సమరం మొదలుకానుంది. అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా టీ20 వరల్డ్ కప్పు ఆతిథ్యం ఇవ్వనుంది. జూన్ 2న మొదలుకానున్న ఈ మెగాటోర్నీ అదే నెల 29న ముగుస్తోంది. అయితే ఈ ప్రపంచకప్పు ఎంపికవ్వనున్న భారత జట్టుపై అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లలో ఉత్కంఠ మొదలైంది. తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ప్రపంచకప్ జట్టును కొందరు మాజీ క్రికెటర్లు ప్రకటిస్తున్నారు. వీరేంద్ర సెహ్వాగ్, సంజయ్ మంజ్రేకర్, ఇర్ఫాన్ పఠాన్, జహీర్ ఖాన్, హర్షా భోగ్లే వంటి మాజీలు తమ ప్రిడిక్షన్ టీమ్ను వెల్లడించారు. తాజాగా ఈ జాబితాలో టీమిండియా మాజీ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ చేరారు. 15 మందితో కూడిన భారత జట్టును వెల్లడించాడు. ఫామ్లో ఉన్న సంజు శాంసన్కు ఎమ్మెస్కే అవకాశం ఇవ్వలేదు. అలాగే శుభ్మన్ గిల్కు మొండిచేయి చూపించాడు. లక్నో సూపర్ జెయింట్స్ స్పీడ్గన్ మయాంక్ యాదవ్ను సెలక్ట్ చేశాడు. బుమ్రా, సిరాజ్తో పాటు మయాంక్కు పేస్ బాధ్యతలు అప్పగించాడు. వికెట్ కీపర్లుగా రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ను ఎంపిక చేశాడు. ఆల్రౌండర్ల జాబితాలో హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, శివమ్ దూబె ఉన్నారు. స్పెషలిస్ట్ బ్యాటర్లుగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, యశస్వీ జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్ను ఎమ్మెస్కే ప్రసాద్ ఎంపిక చేశాడు. అలాగే స్పిన్నర్లు చాహల్, కుల్దీప్ యాదవ్ను సెలక్ట్ చేశాడు.

**టీ20 ప్రపంచకప్కు ఎమ్మెస్కే ఎంపిక చేసిన భారత జట్టు:**

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, యుజువేంద్ర చాహల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, శివమ్ దూబె, రింకూ సింగ్, రిషభ్ పంత్, మయాంక్ యాదవ్.



## చరిత్ర సృష్టించిన ఫ్రేజర్

### ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ

ఢిల్లీ వేదికగా ముంబై ఇండియన్స్తో జరుగుతున్న మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ జేక్ ఫ్రేజర్ మెక్గుర్క్ విధ్వంసం సృష్టించాడు. రికార్డులు తిరగరాస్తూ చరిత్ర సృష్టించాడు. ప్రమాదకర బౌలర్ బుమ్రాను కూడా వదిలిపెట్టకుండా సిక్సర్లు, బౌండరీలో హోరెత్తించాడు. 27 బంతుల్లో 84 పరుగులు చేశాడు. 11 ఫోర్లు, ఆరు సిక్సర్లు బాదాడు. ఈ క్రమంలో 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించిన ఫ్రేజర్ రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్ చరిత్రలో ఫాస్టెస్ హాఫ్ సెంచరీ బాదిన ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్గా జేక్ ఫ్రేజర్ రెండోసారి రికార్డు సాధించాడు. ఐపీఎల్-2024లోనే సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన మ్యాచ్లో ఫ్రేజర్ 15 బంతుల్లో అర్ధశతకం సాధించి గతంలోనే చరిత్ర సృష్టించాడు. ఇవాళ ముంబైతో జరిగిన మ్యాచ్లో మరోసారి తన రికార్డును తిరగరాశాడు.

జేక్ ఫ్రేజర్ మరో అరుదైన ఘనత సాధించాడు. టీ20 క్రికెట్లో 15 లేదా అంతకన్న తక్కువ బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన మూడో ఆటగాడిగా ఫ్రేజర్ రికార్డులకెక్కాడు. ఫ్రేజర్ కంటే ముందు ఈ రికార్డును వెస్టిండీస్ విధ్వంసకర ప్లేయర్లు ఆండ్రీ రసెల్, సునీల్ నరైన్ సాధించారు. ఇక ఐపీఎల్లో ఓవరాల్గా వేగవంతమైన అర్ధశతకం సాధించిన ఆటగాళ్ల జాబితాలో మూడో స్థానంలో ఫ్రేజర్ నిలిచాడు. తొలి స్థానంలో యశస్వీ జైస్వాల్ (13 బంతుల్లో) ఉన్నాడు. రెండో స్థానంలో కేఎల్ రాహుల్ (14 బంతుల్లో), ప్యాట్ కమిన్స్ (14 బంతుల్లో) ఉన్నారు. మూడో స్థానంలో యూసఫ్ పఠాన్ (15 బంతుల్లో), సునీల్ నరైన్ (15 బంతుల్లో), నికోలస్ పూరన్ (15 బంతుల్లో)తో కలిసి ఫ్రేజర్ సంయుక్తంగా ఉన్నాడు. ఇక ముంబై ఇండియన్స్తో జరుగుతున్న మ్యాచ్ విషయానికొస్తే..ఫ్రేజర్ ధాటికి ఢిల్లీ క్యాపిటల్స్ పవర్ ప్లేలో 92 పరుగులు చేసింది. ఐపీఎల్ చరిత్రలో పవర్ప్లేలో అత్యధిక స్కోరు సాధించిన జట్ల జాబితాలో ఢిల్లీ అయిదో స్థానంలో ఉంది. తొలి స్థానంలో సన్రైజర్స్ హైదరాబాద్ (125/0) ఉంది.

# ఢిల్లీ క్యాపిటల్స్ ఊచకోత





ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్తో జరుగుతున్న మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ ఊచకోత కోసింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 257 పరుగులు చేసింది. ఓపెనర్గా వచ్చిన జేక్ ఫ్రేసర్ మెగ్గర్క్ (84) విధ్వంసం సృష్టించడంతో పాటు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్తో జరుగుతున్న మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ ఊచకోత కోసింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 257 పరుగులు చేసింది. ఓపెనర్గా వచ్చిన జేక్ ఫ్రేసర్ మెగ్గర్క్ (84) విధ్వంసం సృష్టించడంతో పాటు స్టబ్స్ (48), హోప్ (41), రిషభ్ పంత్ (29) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో.. ఢిల్లీ జట్టు ముంబైకి 258 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఢిల్లీ ఓపెనర్లు జేక్ ఫ్రేసర్, అభిషేక్ పోరెల్ రావడంతో రావడంతో దూకుడుగా ఆడారు. ముఖ్యంగా.. జేక్ ఫ్రేసర్ అయితే ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అదేదో ముంబై జట్టుపై జన్మజన్మల శతృత్వం ఉందన్నట్టు.. బౌండరీల ప్రళయం సృష్టించాడు. ఆఖరికి ముంబై స్టార్ పేసర్ బుమ్రాకి సైతం అతడు చెమటలు పట్టించాడు. కేవలం 15 బంతుల్లోనే అర్ధశతకం చేశాడంటే.. ఏ రేంజ్లో ఉతికారేశాడో మీరే అర్థం చేసుకోండి. ఓవరాల్గా అతడు 27 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్సులతో 84 పరుగులు చేశాడు. అభిషేక్ పోరెల్ (27 బంతుల్లో 36) పర్వాలేదనిపించాడంతే. వీళ్లిద్దరు కలిసి తొలి వికెట్కి 114 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఇక ఆ తర్వాత వచ్చిన హోప్ (17 బంతుల్లో 41) సైతం ముంబై బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కెప్టెన్ రిషభ్ పంత్తో పాటు స్టబ్స్ కూడా చెలరేగి ఆడటంతో.. ఢిల్లీ జట్టు 257 పరుగుల భారీ స్కోరు నమోదు చేయగలిగింది. ముంబై బౌలర్లలో దాదావు ప్రతి ఒక్కరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. వుడ్, బుమ్రా, చావ్లా, నబీ తలా ఒక వికెట్ పడగొట్టారంతే. మరి.. 258 పరుగుల భారీ లక్ష్యాన్ని ముంబై జట్టు ఛేధించగలుగుతుందా? లేదా? లెట్స్ వెయిట్ అండ్ సీ!



## ఆర్చరీ వరల్డ్ కప్‌లో భారత్ అరుదైన ఘనత

### తొలిసారి ఆ రికార్డ్

ఆర్చరీ వరల్డ్కప్-2024లో భారత్ అదరగొట్టేసింది. షాంఘైలో జరిగిన ఈ టోర్నీలో భారత్ తొలిసారి హ్యాట్రిక్ గోల్డ్ మెడల్స్ సాధించింది. తెలుగు తేజం వెన్నం జ్యోతి సురేఖ సత్తా చాటడం వల్లే భారత్ ఈ అరుదైన ఘనత సాధించింది. ఆర్చరీ వరల్డ్కప్-2024లో ( 2024) భారత్ అదరగొట్టేసింది. షాంఘైలో జరిగిన ఈ టోర్నీలో భారత్ తొలిసారి హ్యాట్రిక్ గోల్డ్ మెడల్స్ సాధించింది. తెలుగుతేజం వెన్నం జ్యోతి సురేఖ ( ) సత్తా చాటడం వల్లే భారత్ ఈ అరుదైన ఘనత సాధించింది. మిక్స్ డబుల్ ఈవెంట్, మహిళా జట్టు గోల్డ్ మెడల్స్ నెగ్గడంతో.. ఆమె కీలక పాత్ర పోషించింది. కాంపౌండ్ మిక్స్ టీమ్ విభాగంలో.. సురేఖ-అభిషేక్ వర్మ జోడీ ఫైనల్లో 158-157 తేడాతో ఎస్తోనియా జట్టుపై విజయాన్ని నమోదు చేసింది. మహిళల జట్టు విభాగంలోనూ. భారతీయ అమ్మాయిలు అద్భుత విజయం సాధించారు. ఇటలీకి చెందిన మార్సెల్లా టినిలి, ఐరెనె ఫ్రాంచిని, ఎలీసా రోనేర్పై వెన్నం జ్యోతి సురేఖ, అదితి స్వామి, పర్నీత్ కౌర్తో కూడిన భారత జట్టు.. 236-225 తేడాతో గెలుపొందారు. ప్రత్యర్థి ఆటగాళ్లకు ఏ దశలోనూ అవకాశం ఇవ్వకుండా, మన అమ్మాయిలు చెలరేగి ఆడటంతో.. ఈ విజయం సొంతం అయ్యింది. అటు.. పురుషుల టీమ్ ఈవెంట్లో అభిషేక్ వర్మ, ప్రియాన్ష్, ప్రథమేశ్తో కూడిన భారత జట్టు నెదర్లాండ్కు చెందిన మైక్ స్కాలోసెర్, సిల్ పటెర్, స్టెఫ్ విలిమ్స్ టీమ్పై 238-231 తేడాతో గెలుపొంది స్వర్ణం సాధించింది. ఈ విధంగా మూడు విభాగాల్లో భారత్ మూడు స్వర్ణాలు కైవసం చేసుకోవడం.. చరిత్రలో ఇదే మొదటిసారి.

# టీ20 ప్రపంచకప్‌లో యువరాజ్ సింగ్ ఐసీసీ మాస్టర్ ప్లాన్?



టీ20 ప్రపంచకప్ 2024 బ్రాండ్ అంబాసిడర్గా టీమిండియా దిగ్గజ ఆల్రౌండర్, సిక్సర్ల సింగ్ యువరాజ్ సింగ్ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నియమించింది. ఇప్పటికే జమైకన్ పరుగుల చిరుత ఉసేన్ బోల్ట్, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ను ప్రచారకర్తలుగా నియమించిన ఐసీసీ.. మూడో బ్రాండ్ అంబాసిడర్గా యువరాజ్ సింగ్ను ఎంపిక చేసింది. అగ్రరాజ్యం అమెరికాతో పాటు వెస్టిండీస్ వేదికగా జూన్ 1 నుంచి 29 వరకు టీ20 ప్రపంచకప్ 2024 జరగనుంది. అమెరికాలో క్రికెట్కు ప్రాచుర్యం కల్పించాలనే సంకల్పంతో ఐసీసీ.. అగ్రరాజ్యం వేదికగా ప్రపంచకప్ నిర్వహిస్తోంది. న్యూయార్క్తో పాటు అమెరికాలోని ప్రధాన నగరాల్లో క్రికెట్ మ్యాచ్లు జరగనున్నాయి. ఈ క్రమంలోనే స్టార్ స్ప్రింటర్ అయిన ఉసేన్ బోల్ట్ను బ్రాండ్ అంబాసిడర్గా ఎంపిక చేసింది. అతనికి అమెరికా వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన క్రిస్ గేల్ను రెండో అంబాసిడర్గా ఎంపిక చేసిన ఐసీసీ.. క్రికెట్ను ఎక్కువగా అభిమానించే యువరాజ్ సింగ్ను మూడో ప్రచారకర్తగా తీసుకుంది. అరంగేట్ర 2007 టీ20 ప్రపంచకప్లో యువ రాజ్ సింగ్ సంచలన బ్యాటింగ్తో భారత విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా ఇంగ్లండ్తో జరిగిన మ్యాచ్లో స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్లో 6 బంతుల్లో 6 సిక్స్లు బాది వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. ఈ క్రమంలోనే అతన్ని ఐసీసీ బ్రాండ్ అంబాసిడర్గా ఎంపిక చేసింది. ఈ టోర్నీ కోసం న్యూయార్క్ నగరంలో కొత్త స్టేడియాన్ని సిద్ధం చేస్తున్నారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ బ్రాండ్ అంబాసిడర్గా ఎంపికవ్వడంపై యువరాజ్ సింగ్ సంతోషం వ్యక్తం చేశాడు. 'టీ20 ప్రపంచకప్లో నాకు మధుర జ్ఞాపకాలు ఉన్నాయి. 6 బంతుల్లో 6 సిక్స్లు బాధడం ఎప్పటికీ మరిచిపోలేను. వరల్డ్ బిగ్గెస్ట్ క్రికెట్ టోర్నీ అయిన టీ20 ప్రపంచకప్కు బ్రాండ్ అంబాసిడర్గా ఎంపికైనందుకు గర్వపడుతున్నాను. న్యూయార్క్ వేదికగా జరిగే భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్ ఈ ఏడాది అతిపెద్ద మ్యాచ్గా నిలుస్తోంది. టీ20 ప్రపంచకప్లో భాగమైనందుకు, కొత్త స్టేడియాల్లో అత్యద్భుతమైన మ్యాచ్లను చూసే అవకాశం దక్కడం గౌరవంగా భావిస్తున్నా.'అని యువరాజ్ సింగ్ చెప్పుకొచ్చాడు.



## బౌలర్లను కాపాడండి : గంగూలీ స్పెషల్ రిక్వెస్ట్

ఐపీఎల్-2024 సీజన్ ప్రత్యేకంగా నిలుస్తోంది. 200 స్కోరు సాధిస్తే అది సాధారణమే అనిపిస్తోంది. 250+ స్కోరు బాదితేనే ఆ జట్టుకు గొప్ప బ్యాటింగ్ లైనప్ ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి కారణం ఫ్లాట్ పిచ్ అని కొందరు, ఇంపాక్ట్ సబ్స్టిట్యూట్ రూల్ అని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు. ఏమైనప్పటికీ ఇది బౌలర్లకు ప్రధాన సవాలుగా మారుతుందని, ఆల్రౌండర్లకు ప్రతికూలంగా ఉందని ప్రముఖ క్రికెటర్లు, మాజీలు అభిప్రాయపడుతున్నారు. కోల్కతా నైట్ రైడర్స్-పంజాబ్ కింగ్స్ మ్యాచ్ అనంతరం బౌలర్లకు మరింత మద్దతు పెరుగుతోంది. బ్యాటుకు, బంతికి మధ్య సమానమైన పోటీ ఉండేలా ఆట నిర్వహించాలనే డిమాండ్ పెరుగుతోంది. ఈడెనెగార్డెన్స్ వేదికగా శుక్రవారం జరిగిన కేకేఆర్- పంజాబ్ కింగ్స్ మ్యాచ్లో ఏకంగా 523 పరుగులు నమోదయ్యాయి. అంతేగాక 262 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ ఎనిమిది బంతులు మిగిలుండగానే ఛేదించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కోల్కతా ఆరు వికెట్లకు 261 పరుగులు చేసింది. ఫిల్ సాల్ట్(37 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సతో 75), సునీల్ నరైన్(32 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సతో 71) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన పంజాబ్ కింగ్స్ 18.4 ఓవర్లలో 2 వికెట్లకు 262 పరుగులు చేసి గెలుపొందింది. జానీ బెయిర్ స్టో(48 బంతుల్లో 8 ఫోర్లు, 9 సిక్సతో 108 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. ప్రభ్సిమ్రాన్ సింగ్(20 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సతో 54), శషాంక్ సింగ్(28 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్సతో 68 నాటౌట్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. ఈ మ్యాచ్ గురించి సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ట్విటర్లో పోస్ట్ చేశాడు.'ఎవరైనా బౌలర్లను కాపాడండి'అని పేర్కొన్నాడు. దీనికి మరో స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ స్పందిస్తూ..'ఆ దేవుడే కాపాడాలి'అంటూ బదులిచ్చాడు. ఈ టాప్ స్పిన్నర్ డిమాండ్కు మద్దతుగా భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ రియాక్ట్ అయ్యాడు. బీసీసీఐకి ఇండైరెక్టా రిక్వెస్ట్ చేశాడు. 'ఇది బౌలర్లకు అంత ఈజీ కాదు. భవిష్యత్లో దీని గురించి ప్రత్యేకంగా ఆలోచించాలి. బ్యాట్-బాల్ మధ్య పోటీ సమానంగా ఉండాలి' అని గంగూలీ పేర్కొన్నాడు.



## గ్లేన్ మ్యాక్స్‌వెల్ రీఎంట్రీ?

### గుజరాత్ టైటాన్స్‌తో తలపడే ఆర్సీబీ తుది జట్టు ఇదే

ఐపీఎల్ 2024 సీజన్లో 6 పరాజయాల తర్వాత విజయాన్నందుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గుజరాత్ టైటాన్స్తో ఆదివారం జరగనున్న మ్యాచ్లో ఆర్సీబీ అమీతుమీ తేల్చుకోనుంది. అహ్మదాబాద్లోని వరల్డ్ బిగ్గెస్ట్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. టోర్నీలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్లో ఆర్సీబీ సత్తా చాటింది. పవర్ఫుల్ బ్యాటింగ్ లైనప్ కలిగిన సన్రైజర్స్ హైదరాబాద్ను వారి సొంతగడ్డపై 35 పరుగుల తేడాతో చిత్తు చేసింది. సన్రైజర్స్ ప్రధాన బలం అయిన బ్యాటింగ్పైనే దెబ్బ కొట్టి అద్భుత విజయాన్నందుకుంది. ఈ గెలుపు ఆర్సీబీ ఆత్మవిశ్వాసాన్ని రెండింతలు చేసింది. పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, యశ్ దయాల్, లాకీ ఫెర్గూసన్ కొనసాగనున్నారు. ఫెర్గూసన్ను పక్కనపెడితే విజయ్ కుమార్ వైశాఖ్ తుది జట్టులోకి వస్తాడు. రజత్ పటీదార్, స్వప్నిల్ సింగ్ ఇంపాక్ట్ ప్లేయర్లుగా ఆడనున్నారు. ఇదే జోరులో గుజరాత్ టైటాన్స్ను ఓడించాలనే పట్టుదలతో ఆర్సీబీ ఉంది. సన్రైజర్స్ హైదరాబాద్తో మ్యాచ్లో ఇంపాక్ట్ ప్లేయర్గా బరిలోకి దిగిన స్వప్నిల్ సింగ్.. బౌలింగ్లో సత్తా చాటాడు. గుజరాత్ టైటాన్స్తో మ్యాచ్లోనూ అతను కొనసాగనున్నాడు. ఈ మ్యాచ్కు ఆర్సీబీ పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. విన్నింగ్ కాంబినేషన్తోనే బరిలోకి దిగనుంది. అయితే మానసిక ఒత్తిడితో తుది జట్టు నుంచి తప్పుకున్న గ్లేన్ మ్యాక్స్వెల్ అందుబాటులోకి వస్తే మాత్రం మార్పులు చేయనున్నారు. మ్యాక్సీ కోసం విల్ జాక్స్, కామెరూన్ గ్రీన్, లూకీ ఫెర్గూసన్లో ఒకరు బెంచ్కు పరిమితం కావాల్సి ఉంటుంది. ఫెర్గూసన్ను పక్కనపెడితే ఇండియన్ పేసర్ తుది జట్టులోకి వస్తాడు. నరేంద్ర మోదీ స్టేడియం పెద్ద మైదానం కావడంతో స్పిన్నర్లు ప్రభావం చూపనున్నారు. ఈ క్రమంలోనే కర్ణ్ శర్మ, స్వప్నిల్ సింగ్, విల్ జాక్స్ను కొనసాగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బ్యాటింగ్ విభాగంలో మాత్రం ఎలాంటి మార్పులు ఉండే అవకాశం లేదు. కోహ్లి, డుప్లెసిస్ ఓపెనింగ్ చేయనుండగా.. విల్ జాక్స్, రజత్ పటీదార్, కామెరూన్ గ్రీన్ మిడిలార్డర్లో ఆడనున్నారు. మహిపాల్ లోమ్రోర్, దినేశ్ కార్తీక్ ఫినిషర్లుగా బరిలోకి దిగనున్నారు.

ఆర్సీబీ తుది జట్టు(అంచనా)

విరాట్ కోహ్లి, ఫాఫ్ డుప్లెసిస్, విల్ జాక్స్, రజత్ పటీదార్, కామెరూన్ గ్రీన్/గ్లేన్ మ్యాక్స్వెల్, దినేశ్ కార్తీక్, మహిపాల్ లోమ్రోర్, కర్ణ్ శర్మ, లూకీ ఫెర్గూసన్, యశ్ దయాల్, మహమ్మద్ సిరాజ్

## ఈ ఓటమి మాకు గుణపాఠం: శ్రేయస్ అయ్యర్



ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా పంజాబ్ కింగ్స్ చేతిలో ఎదురైన ఓటమి తమ జట్టుకు ఓ గుణపాఠమని కోల్కతా నైట్రైడర్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. శుక్రవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన హై స్కోరింగ్ గేమ్లో పంజాబ్ కింగ్స్ 8 వికెట్ల తేడాతో కేకేఆర్ను ఓడించింది. తద్వారా ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక పరుగుల లక్ష్యాన్ని చేధించిన జట్టుగా చరిత్రకెక్కింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 261 పరుగులు చేసింది. ఫిల్ సాల్ట్(37 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సతో 75), సునీల్ నరైన్(32 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సతో 71) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన పంజాబ్ కింగ్స్ 18.4 ఓవర్లలో 2 వికెట్లకు 262 పరుగులు చేసి గెలుపొందింది. జానీ బెయిర్ స్టో(48 బంతుల్లో 8 ఫోర్లు, 9 సిక్సతో 108 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. ప్రభ్సిమ్రాన్ సింగ్(20 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సతో 54) , శషాంక్ సింగ్(28 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్సతో 68 నాటౌట్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన శ్రేయస్ అయ్యర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ ఓటమి చాలా ఆశ్చర్యంగా ఉందని తెలిపాడు. 262 పరుగుల భారీ లక్ష్యాన్ని డిఫెండ్ చేసుకోకపోవడం నిరాశకు గురిచేసిందన్నాడు. ఎక్కడ తప్పు చేశామో కూడా అర్థం కావడం లేదని చెప్పాడు. 'ఇరు జట్ల బ్యాటర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చారు. కళ్లు చెదిరే బ్యాటింగ్తో చెలరేగారు. సునీల్ నరైన్, ఫిల్ సాల్ట్ బ్యాటింగ్ కనువిందు చేసింది. పంజాబ్ కింగ్స్ బ్యాటర్లు సైతం అద్భుతంగా ఆడారు. ఈ మ్యాచ్లో ఎక్కడ తప్పిదం చేశామో అర్థం కావడం లేదు. 260 పరుగులను కాపాడులేకపోవడం ఆశ్చర్యంగా ఉంది. బాధగా ఉంది. డ్రాయింగ్ బోర్డ్పైనే తప్పిదాలు తెలుసుకోవాలి. ఈ పరాజయం మాకు ఓ గుణపాఠం. మేం పిచ్ కండిషన్స్కు తగ్గట్లు వ్యూహాలు రచించాల్సి ఉంది. బంతిని నరైన్ కొట్టిన విధానం అద్భుతంగా ఉంది. అతను ఇదే జోరును కొనసాగిస్తాడని ఆశిస్తున్నా. మా జట్టుకు అతను అత్యంత కీలమైన ఆటగాడు.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.

# పంజాబ్ కింగ్స్ ప్రపంచ రికార్డ్



పంజాబ్ కింగ్స్ చరిత్ర సృష్టించింది. టీ20 చరిత్రలోనే అత్యధిక పరుగుల లక్ష్యాన్ని చేధించిన జట్టుగా రికార్డుకెక్కింది. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా కోల్కతా నైట్రైడర్స్తో జరిగిన మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ ఈ ఫీట్ సాధించింది. శుక్రవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ 8 వికెట్ల తేడాతో కేకేఆర్ను ఓడించింది. 261 పరుగుల భారీ లక్ష్యాన్ని 10 బంతులు మిగిలి ఉండగానే చేధించింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 261 పరుగులు చేసింది. ఫిల్ సాల్ట్(37 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సతో 75), సునీల్ నరైన్(32 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సతో 71) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. వెంకటేశ్ అయ్యర్(23 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సతో 39), శ్రేయస్ అయ్యర్(10 బంతుల్లో ఫోర్, 3 సిక్సతో 28) మెరువులు మెరిపించారు. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో అర్ష్దీప్ సింగ్ రెండు వికెట్లు తీయగా.. సామ్ కరణ్, దీపక్ చాహర్, హర్షల్ పటేల్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన పంజాబ్ కింగ్స్ 18.4 ఓవర్లలో 2 వికెట్లకు 262 పరుగులు చేసి గెలుపొందింది. జానీ బెయిర్ స్టో(48 బంతుల్లో 8 ఫోర్లు, 9 సిక్సతో 108 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. ప్రభ్సిమ్రాన్ సింగ్(20 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సతో 54) , శషాంక్ సింగ్(28 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్సతో 68 నాటౌట్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. కేకేఆర్ బౌలర్లలో సునీల్ నరైన్ ఒక్కడే ఒక వికెట్ తీసాడు.

**టీ20 చరిత్రలోనే అత్యధిక పరుగులు చేధించిన జట్లు:**

262 - పంజాబ్ కింగ్స్ కేకేఆర్, ఐపీఎల్ 2024. 259 - సౌతాఫ్రికా వెస్టిండీస్, సెంచూరియన్, 2023. 253 - మిడిల్ సెక్స్ సర్రే, ది ఓవల్, 20 బ్లాస్ట్ 2023, 244 - ఆస్ట్రేలియా న్యూజిలాండ్, ఆక్లాండ్, 2018, 243 - బల్గేరియా సెర్బియా, సోఫియా, 2022 243 - ముల్తాన్ సుల్తాన్స్ పేషావర్ జాల్మీ, రావల్పిండి, పీఎస్ఎల్ 2023

**ఐపీఎల్లోనే అత్యధిక పరుగులు చేధించిన జట్లు:**

262 - పంజాబ్ కింగ్స్ కేకేఆర్, కోల్కతా, 2024
224 - రాజస్థాన్ రాయల్స్ పంజాబ్ కింగ్స్, షార్జా, 2020
224 - రాజస్థాన్ రాయల్స్ కేకేఆర్, కోల్కతా, 2024
219 - ముంబై ఇండియన్స్ సీఎస్కే, ఢిల్లీ, 2021

టీ20ల్లో అత్యధిక సిక్సర్లు నమోదైన మ్యాచ్. 42 - కేకేఆర్ పంజాబ్, కోల్కతా, ఐపీఎల్ 2024. 38 - సన్రైజర్స్ హైదరాబాద్ ముంబై ఇండియన్స్, హైదరాబాద్, ఐపీఎల్ 2024 38 - ఆర్సీబీ సన్రైజర్స్ హైదరాబాద్, బెంగళూరు, ఐపీఎల్ 202 37 - బాల్క్ లెజెండ్స్ కాబుల్ జవాన్,షార్జా, ఏపీఎల్ 2018/19

# సూర్య సినిమా



## ఆ ఒక్కటీ అడక్కు
### కథ, కాన్సెప్ట్ బ్యూటీఫుల్‌గా వుంటుంది

కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' తో రాబోతున్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తున్నారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్ టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మే 3న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్ ఫరియా అబ్దుల్లా విలేకరులు సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.

**ఆ ఒక్కటీ అడక్కు' లో మీ పాత్ర ఎలా వుండబోతుంది? ఈ కథలో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏమిటి ?**

ఇందులో నా పాత్ర పేరు సిద్ధి. నా పాత్ర చాలా స్వేచ్ఛగా వుటుంది. అన్నీ ప్లాన్ చేసి, నిబంధనలు పెట్టుకొని అందులోనే బ్రతకడం తనకి ఇష్టం వుండదు. హీరో పాత్ర నా పాత్రకు భిన్నంగా వుంటుంది. తను అన్నీ ప్లాన్ ప్రకారం వుంటారు. ఈ రెండు పాత్రల మధ్య మంచి కాన్ఫ్లిక్ట్ వుంటుంది. అదే సమయంలో మంచి ఎట్రాక్షన్ వుంటుంది. కథ పెళ్లి అనే అంశం చుట్టూ ఉంటూ అందరినీ ఆకట్టుకునేలా వుంటుంది. ఆ ఒక్కటీ అడక్కు' కథ, కాన్సెప్ట్ బ్యూటీఫుల్ గా వుంటుంది.

**ఈ పాత్ర చేయడం సవాల్ గా అనిపించిందా ?**

సవాల్‌గా అనిపించలేదు. ఎందుకంటే..నేను కూడా ఫ్రీ ఫ్లో లోనే వుంటాను. నాకు చాలా కనెక్ట్ అయిన పాత్ర ఇది. దర్శకుడు కథ చెప్పినవుడు కంటెంట్ చాలా నచ్చింది. ఈ రోజుల్లో అందరికీ అవసరమయ్యే కంటెంట్ ఇది.

**జాతిరత్నాలులో మంచి హ్యూమర్ వున్న పాత్ర చేశారు కదా.. ఇందులో కామెడీ ఎలా వుంటుంది ?**

ఇందులో కామెడీ చాలా డిఫరెంట్ గా వుంటుంది. పరిస్థితుల నుంచే వుట్టే హాస్యం వుంటుంది. ఇందులో కామెడీ చాలా నేచురల్‌గా వుడుతుంది. ఇందులో కంటెంట్ ప్రేక్షకులని సహజంగా నవ్విస్తుంది.

**నరేష్ గారు లాంటి అద్భుతమైన కామెడీ టైమింగ్ వున్న హీరోతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నరేష్ గారితో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్ పీరియన్స్. షూటింగ్ చాలా సరదాగా జరిగింది. నరేష్ గారి కామెడీ టైమింగ్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంటుంది. ఈ సినిమాతో ప్రేక్షకులని కడువుబ్బా నవ్విస్తారు. ఇందులో చాలా హిలేరియస్ ఎంటర్ టైన్మెంట్ వుంటుంది.

**దర్శకుడు మల్లి అంకంతో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

దర్శకుడు మల్లి గారు నాకు బౌండ్ స్క్రిప్ట్ ఇచ్చారు. అది నాకు చాలా ఎక్సయిటింగ్ గా అనిపించింది. అలాగే కథ గురించి చాలా చర్చించేవారు. అది నాకు చాలా ఆనందంగా అనిపించింది. ఆయన అందరి సలహాలు తీసుకుంటారు. ఎప్పుడూ నవ్వుతూనే వుంటారు. సినిమా షూటింగ్ అంతా ఫన్ గా జరిగింది.

**ఒక పాత్ర ఎంపిక చేసుకున్నవుడు ఏ అంశాలు చూస్తారు ?**

పాత్ర ప్రాధాన్యత, నిడివి అన్నీ చూస్తాను. కొన్ని క్యామియో రోల్స్ కూడా చేశాను. రవితేజగారితో వర్క్ చేయాలని ఎప్పటి నుంచో అనుకున్నాను. రావణాసురలో అవకాశం వచ్చింది. అది హీరోయిన్ పాత్ర అని చెప్పలేను కానీ ఆ పాత్ర చేయడం చాలా ఎక్సయిటింగ్ గా అనిపించింది.


## ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న కల్కి 2898 ఎడి



ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్యుచరిస్ట్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ మాగ్నమ్ ఓపస్ 'కల్కి 2898 ఎడి' జూన్ 27, 2024న ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్ వంటి ఇండియన్ బిగ్గెస్ట్ స్టార్స్ తో సహా దీపికా పదుకొణె, దిశా పటాని లాంటి ప్రముఖ తారాగణంతో రూపొంద తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విడుదల తేదీకి సరిగ్గా రెండు నెలల ముందు ఈరోజు చేసిన అనౌన్స్మెంట్ ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న ఎక్సయిట్మెంట్ మరింత పెంచింది. సోషల్ మీడియా ద్వారా, మేకర్స్ ఈ బిగ్గెస్ట్ న్యూస్ ను అనౌన్స్ చేశారు.

అశ్వత్థామగా అమితాబ్ బచ్చన్ పాత్రను ఇటీవలి విడుదల చేసిన గ్లింప్స్ ద్వారా ప్రేక్షకులని 'కల్కి 2898 ఎడి' వరల్డ్ లోకి తీసుకెళ్ళి ఆశ్చర్యపరిచారు. ముఖ్యంగా లెజెండరీ యాక్టర్ అద్భుత మైన డి-ఏజింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ సర్ ప్రైజ్ చేసింది. ఈ ట్రూ పాన్-ఇండియా టీజర్ తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, ఇంగ్లీష్ సహా భాషల సమ్మేళనాన్ని ప్రజెంట్ చేసింది. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన 'కల్కి 2898 ఎడి' ఈ సంవత్సరంలో బిగ్గెస్ట్ సినిమాటిక్ ఈవెంట్‌గా అలరించనుంది. అన్ బిలివబుల్ తారాగణంతో వైజయంతీ మూవీస్ నిర్మాణంలో జూన్ 27, 2024న చాలా గ్రాండ్ గా విడుదల కానుంది.

## ప్రపంచవ్యాప్తంగా 'హరోం హర' థియేట్రికల్ రిలీజ్



సుధీర్బాబుకు తన మామగారు సూపర్స్టార్ కృష్ణ అంటే చాలా గౌరవం. కృష్ణ పుట్టినరోజు నాడు తన సినిమాల కంటెంట్ ఏదైనా విడుదల చేస్తుంటారు. ఈసారి తన అప్ కమింగ్ మూవీ 'హరోం హర' చిత్రాన్ని ఇండియన్ ఫస్ట్ సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా మే 31న విడుదల చేయనున్నట్లు యూనిట్ అనౌన్స్ చేసింది. ఇది పర్ఫెక్ట్ డేట్. వేసవి సెలవుల దృష్ట్యా జూన్ రెండవ వారంలో పాఠశాలలు, కళాశాలలు తిరిగి తెరవడానికి కొన్ని వారాల కంటే ఎక్కువ సమయం ఉంటుంది. రిలీజ్ డేట్ పోస్టర్ పోస్టర్లో సుధీర్ బాబు చేతిలో వేలాయుధం ఉంది, అతని వెనుక ఉన్న వ్యక్తులు గౌరవ సూచకంగా చేతులు ఊవుతున్నారు. సూపర్ బాబు ఫెరోషియస్ గా కనిపిస్తున్న పోస్టర్ అదిరిపోయింది. ఎస్ఎస్సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్పై సుమంత్ జి నాయుడు నిర్మిస్తున్న యాక్షన్ థ్రిల్లర్కు సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తున్నారు. మాళవిక శర్మ కథానాయికగా నటిస్తుండగా, సునీల్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. హరోం హర 1989లో చిత్తూరు జిల్లా కుప్పం నేపథ్యంలో సాగే పీరియాడికల్ ఫిల్మ్. ఈ సినిమా కోసం కంప్లీట్ గా మేకోవరైన సుధీర్ బాబు కుప్పం స్లాంగ్లో డైలాగులు చెప్పనున్నారు. ది రివోల్ట్ అనేది సినిమా ట్యాగ్లైన్. టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.

## గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి టీజర్

తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిభ గల యువ కథానాయకులలో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఒకరు. కథలు, పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, వరుస విజయాలను ఖాతాలో వేసుకుంటూ, ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. త్వరలో విశ్వక్ సేన్, మరో విభిన్న చిత్రం గ్యాంగ్స్ ఆఫ్



గోదావరితో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఇందులో ఆయన లంకల రత్న అనే శక్తివంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రానికి కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రం నుంచి తాజాగా టీజర్ విడుదలైంది. ఏప్రిల్ 27న సాయంత్రం హైదరాబాద్ లోని ఏఎంబీ మాల్ లో జరిగిన కార్యక్రమంలో టీజర్ ను విడుదల చేశారు నిర్మాతలు. ఈ సందర్భంగా కథానాయకుడు, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లా డుతూ.. ఈ సినిమా మా టీమ్ అందరికీ ఎంతో ముఖ్యమైన సినిమా. ఈ చిత్రం కోసం ఎంతో కష్టప డ్డాం. ఏడాదిలో సినిమాని పూర్తి చేసి, అద్భుతమైన అవుట్ వుట్ తో మీ ముందుకు వస్తున్నాం. టీజర్ మీ అందరికీ నచ్చింది అనుకుంటున్నాను. టీజర్ లో మీరు చూసింది ఒక్క శాతమే. సినిమా మీ అంచనాలకు మించేలా ఉంటుంది. ఇది నేను చాలా ఇష్టపడి చేసిన సినిమా.. అందుకేనేమో భయంతో పెద్దగా మాటలు రావడం లేదు. కానీ ఒక్కటి మాత్రం చెప్పగలను. ఈ సినిమా తరువాత.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరికి ముందు, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరికి తరువాత అనేలా నా కెరీర్ ఉంటుంది. ఇంత మంచి సినిమాని నాతో చేసిన నిర్మాత నాగ వంశీ గారికి నా కృతజ్ఞతలు. అలాగే వెంకట్ గారు, గోపీచంద్ గారు చిత్రీకరణ సమయంలో ఎంతో సపోర్ట్ చేశారు. దర్శకుడు కృష్ణ చైతన్య గురించి సినిమా విడుదలకు మాట్లాడతాను. అందమైన కథానాయికలు నేహా శెట్టి, అంజలి గారితో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. చివరిగా ఈ సినిమా గురించి ఒక్కటే చెప్తాను.. ఈసారి శివాలెత్తిపోద్ది.

## 'బాక్' సెన్సార్ పూర్తి



అత్యంత విజయవంతమైన హారర్ కామెడీ సిరీస్ అరణ్మనై నుంచి నాల్గవ చిత్రం అరణ్మనై 4 తెలుగులో 'బాక్' పేరుతో వస్తోంది. సుందర్ సి దర్శకత్వంతో పాటు ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో తమన్నా భాటియా, రాశి ఖన్నా హీరోయిన్స్. తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. మే 3న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన 'పంచుకో' పాట అద్భుతమైన రెస్పాన్స్ తో చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. అవ్నీ సినిమాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై ఖుష్బు సుందర్, ఎసిఎస్ అరుణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, శ్రీనివాసులు, ఢిల్లీ గణేష్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్ పి తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. ఈ చిత్రానికి కృష్ణమూర్తి డీవోపీగా పని చేస్తుండగా, ఎడిటింగ్ను ఫెన్నీ ఆలివర్ పర్యవేక్షిస్తున్నారు. గురురాజ్ ఆర్ట్ డైరెక్టర్.

## రోటి కపడా రొమాన్స్ అందరికీ నచ్చుతుంది



ప్రముఖ నిర్మాత బెక్కం వేణు గోపాల్ పుట్టినరోజు వేడుకను రోటి కపడా రొమాన్స్ చిత్ర బృందం ఘనంగా నిర్వహించారు. బెక్కం వేణు గోపాల్ ప్రారంభించిన లక్కీ మీడియా 18 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం కూడా విశేషం. నిర్మాత సృజన కుమార్ బోజ్జం మాట్లాడుతూ: ఈ సినిమాతో నిర్మాతగా నా జర్నీ మొదలుపెట్టాను. బెక్కం వేణు గోపాల్ గారు నాకు చాలా సపోర్ట్ చేశారు. ఎప్పుడూ ఇలానే సపోర్ట్ చెయ్యాలను కోరుకుంటున్నాను. హీరో హర్ష నర్రా మాట్లాడుతూ: మనం పుట్టినప్పుడు మన జీవితం మొదలవుతుంది కాని పది మందికి ఉపయోగపడినప్పుడే అసలైన జీవితం మొదలవుతుంది. లక్కీ మీడియా ద్వారా గత 18 సంవత్సరాలుగా ఎంతో మందికి ఉపయోగపడిన బెక్కం గారికి 18వ పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈయన జీవితం మాకు చాలా స్ఫోర్తి దాయకం. మా సినిమా రోటి కాపాడ రొమాన్స్ అందరికీ నచ్చే యూత్ ఫుల్ సినిమా అండి. అందరూ చూడండి. హీరో సందీప్ సరోజ్ మాట్లాడుతూ: బెక్కం సర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు. మా సినిమా డేట్ కూడా త్వరలోనే చెప్తాము. బెక్కం వేణు గోపాల్ మాట్లాడుతూ: అందరికీ థాంక్స్. నేను నా సంస్థని 18 ఏళ్ళ ముందు మొదలుపెట్టినప్పటి నుండి నాతో ఉండి నాకు సపోర్ట్ చేసిన మీడియాకి చాలా థాంక్స్. ఒక్కొక్క సినిమా తీసుకుంటూ, ఎప్పుడు 18 ఏళ్ళు గడిచాయో కూడా తెలియలేదు. నేను ఈరోజు ఇక్కడ ఇలా ఉండడానికి ముఖ్య కారణం నా ఫ్యామిలీ, అలాగే నా ఫ్రెండ్స్, నా ఫ్రెండ్స్ లేకపోతే నేను ఈ పోసిషన్ లో నేను. నేను తీసిన ప్రతి సినిమాని నా ఫ్రెండ్స్ ఏ కొన్నారు. ఇప్పుడు వచ్చే రోటి కాపడా రొమాన్స్ కూడా మంచి హిట్ అవుతుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ సినిమాని కొనుక్కుంటుంది, వాళ్ళే త్వరలో అనౌన్స్ చేస్తారు. చాలా మంచి సినిమా తీసాం అని మంచి సాటిస్ఫ్యాక్షన్ ఉంది.

## బుల్లెట్ చిన్న చిత్రం కాదు.. మంచి సినిమా



శ్రీ బండి సదానంద్ మెమరీ మేకర్స్ సోమిసెట్టి హరికృష్ణ సమర్పించు, తుమ్మూరు కోట ఫిలిం సర్క్యూట్ బ్యానర్ పై నిర్మించిన చిత్రం ★బుల్లెట్★. ఎవ్వడికైనా దిగుద్ది ట్యాగ్ లైన్ తో దర్శకుడు చౌడప్ప రూపొందించారు.

హీరో రవి వర్మ, సంజనా సింగ్, ఆలోక్ జైన్ ,మనీషా దేవ్, జీవ ,విజయ రంగరాజు ,సంధ్య శ్రీ, నర్సింగ్ యాదవ్, జబర్దస్త్ అప్పారావు ప్రధాన పాత్రలు పోషించారు. మార్చి 8న విడుదలైన ఈ చిత్రం 50 రోజులు పూర్తి చేసుకొని సక్సెస్ ఫుల్ గా ఇంకా థియేటర్లో కొనసాగుతుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ శుక్రవారం సాయంత్రం హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్స్ లో ఈ చిత్ర 50 రోజుల వేడుకను నిర్వహించారు.

ముఖ్య అతిథులుగా శోభారాణి, దర్శకులు వి సముద్ర హాజరయ్యారు. దర్శకుడు వి సముద్ర మాట్లాడుతూ..బుల్లెట్ చిత్రం 50 రోజుల వేడుక చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. గోపీచంద్ ప్రభాస్ లాగా ఈ చిత్రంలోని హీరో రవివర్మ కూడా చాలా హైట్ ఉన్నాడు. తను కూడా వాళ్ళ లాగా సక్సెస్ అవ్వాలని కోరుతూ అందరికీ ఆల్ ద బెస్ట్ అని అన్నారు.

## ప్రసన్న వదనం చాలా బావుంది ఖచ్చితంగా మిమ్మల్ని అలరిస్తుంది



యంగ్ ట్యాలెంటెడ్ సుహాస్ హీరోగా రూపొందిన యూనిక్ సస్పెన్స్ థ్రిల్లర్ ప్రసన్న వదనం'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్ గా పని చేసిన అర్జున్ వై కె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జెఎస్ మణికంఠ, టి ఆర్ ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాధాకృష్ణ, రాశి సింగ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల ఈ సినిమా టీజర్, సాంగ్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మే3న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ట్రైలర్ లాంచ్, ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ముఖ్య అతిధిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. దర్శకులు బుచ్చిబాబు, కార్తిక్ దండు, శ్రీనివాస్ అవసరాల, రైటర్ ప్రసన్న ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రి రిలీజ్ ఈవెంట్ లో స్టార్ డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ..సుహాస్.. అంటే నాకు, బన్నీకి చాలా ఇష్టం. పుష్పలోని హీరో ఫ్రెండ్ క్యారెక్టర్ కేశవగా ముందు సుహాస్ ని అనుకున్నాం. కానీ, అప్పటికే సుహాస్ హీరోగా చేయడంతో ఆ రోల్కి ఎంపిక చేయడం బాగోదనిపించింది. నాని నటన నాకు బాగా ఇష్టం. సుహాస్.. ఫ్యూచర్ నానిలా అనిపిస్తున్నాడు. నాని సహజ నటుడు కాబట్టి సుహాస్ని మట్టి నటుడు అనాలేమో. అంత ఆర్గానిక్ గా వుంది. తన నటన చూస్తున్నాను. ఆయా పాత్రల్లో ఇమిడిపోతాడు. ఇందులో రాశీసింగ్, పాయల్ రాధాకృష్ణ చక్కగా నటించారు. విజయ్ బుల్గానిన్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. మా అర్జున్ కి సినిమా ఇచ్చిన నిర్మాతలు ధన్యవాదాలు. నేను జగడం సినిమా రూపొందిస్తున్న సమయంలో అర్జున్ కలిశాడు. మీ ఆర్య చిత్రం నాకు బాగా నచ్చింది సర్. మీ వద్ద పని చేయాలనుకుంటున్నా అని అన్నాడు.

## ఉషా పరిణయం షూటింగ్ పూర్తి



తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో ఒకరైన కె.విజయ్భాస్కర్ మళ్లీ ఓ సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రానికి శ్రీకారం చుట్టాడు. నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషా పరిణయం బ్యూటిఫుల్ టైటిల్తో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. విజయ్భాస్కర్ క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపైకె.విజయ్భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రంలో విజయ్భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా నటిస్తుండగా, తాన్వీ ఆకాంక్ష అనే అచ్చతెలుగమ్మాయి ఈ చిత్రంతో హీరోయిన్గా పరిచయం కాబోతుంది. గత కొన్ని రోజులుగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఐటెమ్సాంగ్ను హీరో శ్రీకమల్, ప్రముఖ కథానాయిక సీరత్కపూర్పై చిత్రీకరిస్తున్నారు. ఘల్లు.. ఘల్లు అనే ఈ సాంగ్కు విజయ్ పొల్లంకి కొరియోగ్రఫీ అందిస్తున్నారు. ఆర్.ఆర్. ధ్రువన్ సంగీతం అందించారు. అయితే ఈ సాంగ్ చివరి రోజు, చిత్రీకరణకు చివరి రోజు శుక్రవారం ఈ చిత్రం షూటింగ్ జరుగుతున్న సెట్కు స్టార్ రైటర్ అండ్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ విచ్చేసి టీమ్కు ఆల్ దబెస్ట్ చెప్పారు. త్రివిక్రమ్, విజయ్భాస్కర్ కలయికలో ఎన్ని సూపర్హిట్ సినిమాలు వచ్చాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సూపర్హిట్ కాంబినేషన్ చాలా రోజుల తరువాత కలవడం కూడా ఒక శుభసూచకం అని చెప్పాలి. ఈ ఐటమ్ సాంగ్ చిత్రీకరణతో షూటింగ్ పూర్తయినట్లుగా మేకర్స్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## మే 1న ప్రేమికుడు రీరిలీజ్



మెగా ప్రొడ్యూసర్ కే. టి. కుంజుమోన్ నిర్మాతగా, సెన్సేషనల్ డైరెక్టర్ ఎస్. శంకర్ దర్శకత్వంలో, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ. ఆర్. రెహమాన్ మ్యూజిక్ అందించగా ఇండియన్ మైఖేల్ జాక్సన్ ప్రభుదేవ, అందాల నటి నగ్మ నటించిన ప్రేమికుడు సినిమా రీ-రిలీజ్ అవబోతోంది. ప్రస్తుతం ఈ సినిమా రిలీజ్ నిర్మాతలుగా రమణ గారు, మురళీధర్ గారు వ్యవహరిస్తున్నారు. ఎస్పీ బాలసుబ్రమణ్యం, వడివేలు, రఘువరన్, గిరీష్ కర్నాడ్ ముఖ్యపాత్రలో నటించారు. ఈ రీ రిలీజ్ కి సంబంధించిన వేడుక నేడు చాలా ఘనంగా జరిగింది. ఈ వేడుకలో నిర్మాతలు మురళీధర్ రెడ్డి, రమణ, ప్రముఖ నిర్మాత లగడపాటి శ్రీనివాస్ మరియు శోభారాణి గారు పాల్గొన్నారు. 30 సంవత్సరాల క్రితం వచ్చిన ప్రేమికుడు సినిమా మళ్లీ మే 1న 300 కు పైగా థియేటర్లలో ఘనంగా రి రిలీజ్ అవుతోంది. బుకింగ్స్ ఓపెన్ అయి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది.

## రామం రాఘవం టీజర్



స్కేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్ పై ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వి పోలవరపు నిర్మాణంలో ధనరాజ్ కొరణాని దర్శకత్వం వహించిన ద్విభాషా చిత్రం రామం రాఘవం. సముద్రఖని ప్రధాన పాత్ర పోషించారు. ఈ సినిమా టీజర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ దర్శకుడు బాలా, పాండిరాజ్, సముద్రఖని, నటులు బాబీ సింహా, తంబి రామయ్య, హాస్య నటుడు సూరి, నటుడు దీపక్, నటుడు హరీష్. తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా .. దర్శకుడు బాలా మాట్లాడుతూ.. రామం రాఘవం టీజర్ బాగుంది. ధనరాజ్ దర్శకుడిగా ప్రేక్షకులను మెప్పిస్తాడు. ముఖ్యంగా సముద్రఖనిని మెచ్చుకోవాలి, ఇలాగే అతను చాలా మందికి సహాయం చేసి.. ప్రోత్సహించాలి, రామం రాఘవం పెద్ద విజయం సాధించి అందరికి మంచి పేరు తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. నిర్మాత, పృథ్వి పోలవరపు మాట్లాడుతూ... సముద్రకని అన్న సహాయం లేకుండా నేను ఈ సినిమా చేయలేను.

## సి.డి ట్రైలర్‌తో భయపెడుతున్న అదా శర్మ



అదా శర్మ ప్రస్తుతం పాన్ ఇండియన్ నటిగా ఫుల్ ఫేమస్ అయ్యారు. వరుస బ్లాక్ బస్టర్ హిట్లతో అదా శర్మ నేషనల్ వైడ్గా ట్రెండ్ అవుతున్నారు. డిఫరెంట్ కాన్సెప్టతో ఆడియెన్స్ ముందుకు వచ్చి అందరినీ మెప్పిస్తున్నారు. హారర్, యాక్షన్, ఎమోషన్ ఇలా అన్ని రకాల కాన్సెప్టతో అదా శర్మ ప్రయోగాలు చేస్తున్నారు. ఇక చాలా గ్యాప్ తరువాత అదా శర్మ తెలుగులో ఓ స్ట్రెయిట్ సినిమాను చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు ప్రేక్షకుల ముందుకు అదా శర్మ సి.డి. క్రిమినల్ ఆర్ డెవిల్ అనే సినిమాతో రాబోతున్నారు. ది కేరళ స్టోరీ మూవీతో సూపర్ హిట్ ఖాతాలో వేసుకున్న అదా శర్మ ఈ సినిమాలో లీడ్ రోల్ పోషిస్తుండటం విశేషం. సి.డి. అనే టైటిల్తో రూపొందుతున్న ఈ సినిమాకు కృష్ణ అన్నం దర్శకత్వం వహిస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.